57374
57375
57376

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

నవంబర్ 22, 2009

అచంచలం శ్రీశైలం

కథా నిలయం
శ్రీకాకుళం

హ్యాపీబర్త్‌డే

(2009 నవంబర్ 22 నుంచి 2009 నవంబర్ 28 వరకు)

సిహెచ్. సుకృతశాలి
2సం॥,నవంబర్-26
కృష్ణవేణి-సుధాకర్
నూతనకల్లు-నల్లగొండ

ఎం.క్రాంతిసందేశ్ ప్రసన్నీ
6సం॥,నవంబర్-2007
అమల-శ్రీనివాస్
యనమలకుదురు-విజయవాడ

పి. భావేష్
3సం॥,నవంబర్-23
లావణ్య-శేఖర్‌బాబు
మియాపూర్-హైదరాబాద్

బి.లిఖిత
2సం॥,నవంబర్-23
యశోద-రమణ
అనంతపురం

ఆర్.రాహుల్
6సం॥,నవంబర్-2003
శ్యామల-తిరుపతి
ధర్మారం-కరీంనగర్

ఎం. కుసుమాంజలి
1సం॥,నవంబర్-2008
శ్రీవాణి-జగ్గరాజు
మల్లయ్యపేట-రాజమండ్రి

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశ పడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

మనలో మాట

బాలల సిత్రాలు!

మొన్ననే బాలల దినోత్సవం జరుపుకున్నాం.

ఇప్పుడు బాలల చలన చిత్రోత్సవం. ఇది మామూలు ఉత్సవం కాదు; అంతర్జాతీయ ఉత్సవం. దీనికి మన హైదరాబాద్ శాశ్వత వేదిక. దేశదేశాల్లో నిర్మితమైన ఉత్తమ బాలల చిత్రాలను ఇక్కడ చూపెడతారు. సదస్సులూ, సమావేశాలూ జరుగుతాయి. ప్రభుత్వ పెద్దలూ, సినిమా పెద్దలూ మాట్లాడతారు. బాలల సినిమాల అవశ్యకతను నొక్కి వక్కాణిస్తారు. ఆ మాటలకు ఆబాలగోపాలం హృదయాలు ఉప్పొంగిపోతాయి. తెలుగునాట కూడా చక్కని పిల్లల సినిమాలు చూడొచ్చని కలలు కంటాయి.

ఈ మాటలు నీటి మూటలు కావు. ఎందుకంటే వచ్చే ఏడాది దాకా ఇది శిలాక్షరాల్లా చెక్కు చెదరకుండా వుంటాయి. వచ్చే ఏడాది, ఆపై వచ్చే ఏడాది కూడా పెద్దలు వీటినే వల్లిస్తారు. నేడు నగదు, రేపు ఉద్దెర టైప్ అన్నమాట. బాలలు నటించిన సినిమాలు కోకొల్లలుగా రావచ్చు. కానీ, బాలల సినిమాలు రావు. ఒకటీ రెండూ వచ్చినా థియేటర్లలో ఆడవు. మళ్లీ ఏ ఇరానో, చైనానో రూపొందించిన సినిమాలే చిత్రోత్సవంలో కనిపిస్తాయి. తెలుగు పిల్లలకు బాల్యం లేదా?

బాల బాలికలున్నారు. కానీ బాల్యం బైపాస్ అయిపోతోంది. కాన్వెంట్లూ, చెప్పన్నారు సెట్లూ బాల్యాన్ని గుంజకు కట్టేసి, ర్యాంకుల రాట్నంపై పరుగెత్తిస్తున్నాయి. అలసిపోతే బోర్న్‌విటాలూ బ్రెయిన్ ఛార్జర్లూ.. ఆగిపోతే ప్రెస్టేజి భయాలూ ఫ్యూచర్ బెదిరింపులూ... !

మన వెండితెర బాల్యాన్ని వదిలేసి చాన్నాళ్లయింది. సినిమాల్లో బాలనటులు 'పెద్దల' పాత్రలను బ్రహ్మాండంగా పోషిస్తారు. శృంగార సూత్రాలూ, మహత్తర చిట్కాలు అదిరిపోయేలా వల్లెవేస్తారు. మీసాలు మొలవక ముందే ప్రేమ పాఠాలు... సొమ్ములు రాల్తాయంటే చాలు సుద్దులు చెప్పే నిర్మాతలు కూడా దేనికీ వెనుకంజ వేయరు. బుల్లితెర ఇంతకన్నా రెండాకులు ఎక్కువే చదివింది. బుల్లిబాబుల చేత ఏకంగా డ్యూయట్లు పాడించి, ఆడిస్తోంది. పిల్లలు ముదురుభావాలూ, సరాగ గళాలూ పలికిస్తుంటే- అతిథి పెద్దలు భుజం తట్టి ప్రోత్సహిస్తున్నారు. తెలుగుబాల్యం ఇంతగా 'ఎదిగిపోయాక'- ఇంకా బాలల ఆకాంక్షలను, ఆలోచనలను ప్రతిబింబించే చిత్రాలతో పనేముంది? అవకాశం ఇస్తే- బాలల చలనచిత్రాలకు పోటీగా మనవాళ్లు 'డాన్స్ బేబీ డాన్స్' ఆడించి, అదరగొట్టించగలరు. అలాంటి వేదిక ఉంటే చూడండి; అన్ని ప్రైజులూ మనకే!

★

ఈ సంచికలో....

టపా	...	2
తెల్సా	...	6
కవిత్వమ్	...	7
కథ	...	8
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
చూద్దామా	....	17
గుర్తుకొస్తున్నాయి	...	18
రుచి	...	19
ఆరోగ్యం	...	20
చిన్నికథ	...	21
వికాసం	...	22
క్రైమ్ కథ	...	23

ఇంకా...

స్ఫూర్తి ... 4

చిరస్మరణీయం

సినిమా ... 10

చెరగని చిరునామా 'చే' చిత్రం

కొత్త పుస్తకాలు ... 24

మార్గదర్శక కథాగ్రంథాలు



వెలుగు నిండేదెన్నడో!

నవంబర్ రెండవ వారం సంచికలో కవర్‌స్టోరీ బంగరు బాల్యం వ్యాసం చాలా బాగుంది. నిర్మలమైన మనస్సు, మాయా మర్మం లేని బాల్యదశ. అమ్మ ఒడిలో నాన్న ప్రేమతో బాల్యం గడుస్తుంది. అయితే ఎందరో అభాగ్యులు ఆలనా పాలనా లేక ఎన్నో కష్టాలు పడుతున్నారు. చదువుకునే వయస్సులో కాయకష్టం చేసే అనాథలుగా, అభాగ్యులుగా చలామణి అవుతున్నారు. దుకాణాలలో, హోటళ్లలో విరామమెరుగని స్థితిలో కష్టం చేస్తున్నారు. మాటలలో తప్ప చేతలలో కానరాని బాల కార్మిక నిర్మూలన దేనికి? వారి జీవితాలకు వెలుగు ఎన్నడు?

ఆచార్య నూతి నారాయణరావు,
గడ్డి అన్నారం, హైదరాబాద్.

ఎన్ని జరుపుకుంటేనేం!

నవంబర్ 8 ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ బంగరు బాల్యం చదివిన తర్వాత ఎందరో బాలకార్మికుల జీవితాలు బుగ్గిపాలు అవుతున్నాయని తెలిసింది. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరిగి చక్కని విద్యాబుద్ధులు నేర్చుకుని ఆడిపాడాల్సిన వయస్సులో బాల కార్మికులుగా మారి బతుకు బండిని లాగుతున్నారు. ఇంతకన్నా దారుణమైన పరిస్థితులు వున్నాయా అనిపిస్తుంది. పిల్లల హక్కులను కాలరాస్తున్నామని అనిపిస్తుంది. ఎన్ని బాలల దినోత్సవాలు జరుపుకున్నా ఏముంది. బాల సంరక్షణా సమితిని బలోపేతం చేయాలి. బాలసంఘాలను ఏర్పాటు చేయాలి. బాలల దినం ప్రపంచంలోని దేశాలలో వివిధ రోజులలో జరుపుకోవడం గురించి తెలుసుకున్నాం.

కామిడి సతీష్ రెడ్డి,
పరకాల, వరంగల్.

హృద్యమైన కథ

నవంబర్ 8వ తేదీన వచ్చిన స్నేహ అట్టమీది కథ 'బంగరు బాల్యం' ఎంతో ఆసక్తికరంగా వుంది. తెలుసుకుందామా... లో నూనెలలో రకాలను, ఆరోగ్యానికి ఉపకరించే అంశాలను ఉదహరిస్తూ అందించటం ఎంతో ఉపయుక్తంగా ఉంది. రాధాకృష్ణ రాసిన 'చెదిరిపోతున్నాను' కథ హృద్యంగా వుంది. సైకత శిల్ప చిత్రాలన్నీ ఔరా అనిపించేలా ఆకర్షింపచేశాయి. ఆరోగ్యంలో బోధిసత్వ అందించిన జాగ్రత్త బోధనలు, సిగరెట్టు పొగరాయుళ్లందరిలో సమూల మార్పు తీసుకురాగలదని విశ్వసిస్తున్నాము. బాలనేస్తాలులో సంతకం కొంచెం పెద్దగా ప్రచురిస్తే బావుంటుంది. కవిత్వమ్ లో కవితలన్నీ వర్తమాన సమస్యల్ని ప్రతిబింబించడం అభినందనీయం. సినిమా కబుర్లు సత్ కాలక్షేపాన్నందిస్తున్నాయి. వీలయితే స్నేహ పాఠకులకోసం పజిల్ (గళ్ల నుడికట్టు) వంటిదాన్ని ప్లాన్ చేస్తే బాగుంటుంది. మనలోమాట ఆలోచింప చేసేదిగా వుంది. తప్పని పరిస్థితుల్లో తప్ప అందరం చక్కని తెలుగు భాషలో మాట్లాడదాం. తెలుగును పరిరక్షించుకుందాం.

ఎన్.ఎస్. చంద్రబోస్,
శ్రీకాకుళం.

వంటనూనె విషయాలు బావున్నాయ్

తెలుగు పాట, తెలుగు మాట ఆచరణలో పెట్టే కృషి చేయాలనడం బాగుంది. పొగపెట్టొద్దు, పొగ తాగడం కూడదు అనడం బాగుంది. బాలల దినోత్సవ వివిధ రూపాలు తెల్సుకున్నాం. సైకత శిల్పాలు అద్భుతంగా వున్నాయి. వంటనూనెల్లో తేలికపాటి నూనెలు వాడడం మంచిదనిపించింది. బంగరు బాల్యం హాయిగొల్పుతుంది. పిల్లలు దైవ సమానులు.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

వివరంగా తెలుసుకున్నాం

ఆదివారం స్నేహలో ప్రచురించిన నంది పురస్కారాల గురించి చదువుతున్నప్పుడు అనేక విషయాలు తెలుసుకున్నాం. నంది అంటే ఏమిటి? ఈ అవార్డు ఎందుకు ఇస్తారు? ఎలా ఇస్తారు? ఈ అవార్డు ఎంపిక ఎలా జరుగుతుంది? మొదలైన విషయాలు వివరంగా తెలుసుకున్నాం. సామాజిక చైతన్యం కలిగి ప్రజలకు ఆనందంతో బాటు ఆలోచన రేకెత్తించే కథనాలు కలిగిన మంచి చిత్రాలకు ఈ అవార్డులు ఇస్తారు. ఈ చిత్రాలలో నటించిన నటీ-నటులకు, సాంకేతిక నిపుణులకు, నిర్మాత-దర్శకులకు ప్రతిభ ఆధారంగా నంది అవార్డులు ఇస్తారు. నిర్మాతలు లాభాలతో బాటు సమాజానికి

ఉపయోగపడే మంచి చిత్రాలను నిర్మించినప్పుడు విజయంతోబాటు అవార్డులు కూడా వస్తాయి. కుటుంబం మొత్తం కలిసి కూర్చుని చూడదగ్గ చిత్రాలు నిర్మించినప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుంది. రాబోయే రోజుల్లో మరిన్ని ఆరోగ్యకరమైన చిత్రాలు వస్తాయని ఆశిద్దాం. 2008 సంవత్సరం నంది పురస్కారాలు పొందిన అందరికీ శుభాకాంక్షలు.

బి.రాంబాబు, చిలకలూరిపేట.

స్ఫూర్తినిచ్చిన బతుకు పుస్తకం

ఈవారం ఆదివారం అనుబంధంలో తెలుగు గురించి బాగా అర్థమయ్యేలా చెప్పారు. విజయనగర రాజుల కాలంలోనే తెలుగులో ఆముక్తమాల్యద అనే గ్రంథాన్ని రచించి శ్రీకృష్ణదేవరాయలు గర్వకారణంగా నిలిచాడు. స్ఫూర్తి శీర్షికలో 'బతుకు పుస్తకం' గురించి వివరించడం బాగుంది. 'బ్రాహ్మణుడు - మేకపిల్ల' కథ నచ్చింది. ముగ్గురు సోమరిపోతులు తెలివిగా బ్రాహ్మణుణ్ని బోల్తా కొట్టించారు.

జె. నాగేంద్ర, కొర్రపాడు,
అనంతపురం.

★

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పెషల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1		డివిజన్-2		డివిజన్-3		ఇవన్నీ
రూ.130/-	+	రూ.170/-	+	రూ.210/-	=	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

5006-122

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ]

పూర్తి

ఆ పిల్లలు మనకు తెలిసిన వారే. వారి జీవితాలూ మనకు తెలిసినవే. వారి పేదరికమూ, బాధలూ మనం చూసినవే. వారు మన పిల్లలే. ఎటుచూసినా మన జీవితమే. అందుకేనేమో ఆ కథలో అంతగా మమేకమైపోయాను. మన కళ్లముందే ఆడుకున్నారు. మనముందే చైతన్య గీతాలు పాడుకున్నారు. జానపదాలు పాడుకునే కణ్ణడు జన చైతన్య గీతాల బావుటానెగురవేశాడు. మనం చూస్తుండగానే ఆ పిల్లలంతా పిడికిళ్లు బిగించి, గళాలు సవరించి నినాదాలు చేశారు. మళ్లీ మన కళ్లముందే బ్రిటీష్ ముష్కర పాలన ఆ గళాలకు ఉరితాళ్లను బిగిస్తుంది. వారి శవాలను వారి కుటుంబాలకు ఇవ్వలేదు. వారు ఉరితీసింది ఒక స్వేచ్ఛా నినాదాన్ని, వారు హత్య చేసింది ఒక మార్పు గీతాన్ని, మనసు ఆర్థ్రమై, సంద్రమై, భావం ఉద్వేగమై, కళ్లు పొంగి, ఉప్పొంగి వివశు డనయ్యాను. ఎంత అన్యాయం? ఎంతటి దారుణం?

సమాజం అట్టడుగు పొరల్లో వచ్చిన సామాజిక మార్పు క్రమానికి ఈ నవల చిత్రిక పడుతుంది. మామూలు మనుషులు అసాధారణ వ్యక్తులుగా, శక్తులుగా మారే క్రమాన్ని మన కళ్లకు కడుతుంది ఈ నవల. ఒక సిద్ధాంతం ఆచరణ రూపం తీసుకునే ప్రక్రియ ఇందులో దర్శనమిస్తుంది. అప్పటిదాకా చదువుకున్న సిద్ధాంతాలు పాత్రలు ధరించి మన కళ్లముందు నిలబడితే 'చిరస్మరణ'. కమ్యూనిస్టు ఉద్యమాన్ని, దానికి నాయకత్వం వహిస్తున్న నాయకులను, చుట్టూ ఉండే సమాజాన్ని ఆకళింపు చేసుకోవడానికి, సమస్యలు, సంఘర్షణలు, సంక్షోభాల్లో మనం ఎవరి పక్షాన నిలబడాలో తెలుసుకోవడానికి ఈ పుస్తకాలు నాకు ఉపకరించాయి. ఇప్పటికీ ఎప్పటికీ ఆ పుస్తకాలను మరవలేను.

- కట్టా శేఖర్ రెడ్డి,
మహా టీవీ అసోసియేట్ ఎడిటర్.

చిరస్మరణీయం

జీవితమార్గం, గమ్యాలకు సంబంధించి నాలో చిగురించిన సందిగ్ధాన్ని పటాపంచలు చేసింది పుస్తకాలే. అవి ఒకటి కాదు రెండు పుస్తకాలు. 1980లో ఇంటర్ పూర్తయిన వెంటనే నాకు తొలిసారి ఇటువంటి సందిగ్ధం ఎదురైంది. కుటుంబగతంగా సంక్రమించే జీవితానికి కొనసాగింపుగా, యథాతథవాదిగా, అందరిలో ఒకడుగా, అందరిలాగే పుట్టడం, పెళ్లి చేసుకోవడం, పిల్లలను కనడం, ఆస్తులు సంపాదించడం... కాలం తీరినప్పుడు కదలిపోవడం ప్రతి మనిషికి సాధారణంగా ఉండే గత్యంతరం. ఇందుకు భిన్నమైన మార్గం ఒకటుందని తెలియనంతవరకు ఎటువంటి అశాంతీ లేదు. అప్పటిదాకా నేను ఒక పల్లెటూరు బైతును. ఆలోచనాపరిధి చాలా పరిమితం. నాకు తెలిసిన సుదూర భూభాగం నల్లగొండ. పుస్తకాల్లో చదువుకోవడం తప్ప అటు నల్లగొండ ఆవల, ఇటు మిర్యాలగూడెం తర్వాత ఏమున్నాయో, అక్కడ ప్రజలు ఎలా ఉంటారో తెలియనంత సంకుచిత జ్ఞానం నాది. మాది కాంగ్రెస్ కుటుంబం. మా ఊరి చావడిలో ఉండే జువ్వి చెట్టుపై అత్యంత ఎత్తున కాంగ్రెస్ జెండాను కట్టడం ఒక గొప్ప కార్యం. కమ్యూనిస్టుల జెండా లేకుండా చేయడం కూడా ఒక ఘనకార్యంగా భావించే ప్రిమిటివ్ మనస్తత్వం. హైదరాబాద్ సందర్శనం, ఒక ఉపన్యాసం, ఒక సహవాసం నా ముందొక కొత్త మార్గాన్ని ఉంచాయి. ఈ జీవితం జీవితం కాదని, ఇప్పటిదాకా చూస్తున్నదానికి భిన్నమైన, మహోన్నతమైన జీవితం ఒకటి ఉందని, నాకు తెలిసిన ప్రపంచం చాలా చిన్నదని, నేర్చుకోవాల్సింది చాలా ఉందని నాకు తెలియడం తొలిసారిగా అప్పుడే. ఇంజినీరింగ్‌లో చేరి, పెళ్లిచేసుకుని స్థిరపడిపోవడమా లేక మరో ప్రపంచాన్ని అన్వేషించేందుకు సిద్ధపడడమా? ఇదీ సందిగ్ధం.

ఇటువంటి సందిగ్ధంలో వున్నప్పుడు కామ్రేడ్ ఆదిరెడ్డి 'కమ్యూనిస్టు ప్రణాళిక'ను నాకు పరిచయం చేశారు. తొలిసారి ఆ పుస్తకాన్ని పట్టి పట్టి చదివాను. ఒక్కొక్క పేరా రెండేసి సార్లు చదివాను. చదివిన అంశాలపై కామ్రేడ్ ఆదిరెడ్డితో గంటలు గంటలు చర్చలు. నాలో అప్పటిదాకా గూడు కట్టుకుని ఉన్న చీకటి పొరలేవో తొలగిపోతున్న భావన. నేను ప్రయాణించాల్సిన మార్గమేదో తెలిసిపోయిన చైతన్యం. డైలమా పటాపంచలవుతున్న ధ్వని. ప్రణాళిక కేవలం ఒక సామాజిక దర్శనమే కాదు, అనుభూతిని కలిగించే రిథమ్ ఏదో అందులో వుంది. బహుశా అది కవిత్వ



లక్షణం కావచ్చు. ముడి మెదళ్లకు పదును పెట్టే చేవ ఆ దర్శనంలో వుంది. సామాన్యులను అసాధ్యులను చేసే శక్తి ఆ ప్రణాళికలో వుంది. ఇసుక గూళ్లు కట్టుకునే యువకులను యుద్ధ వీరులను చేసే మహత్తు అందులో వుంది. ఉన్నది ఉన్నట్టు స్వీకరించడం కాదు, మార్పుకోసం ప్రతినబూనమని బోధిస్తుంది. ప్రపంచం ఇప్పుడెలా ఉంది, ఇకముందు ఏమి జరగాల్సి ఉంది, ఏయే దశలను దాటుకుని ఇక్కడిదాకా వచ్చింది, సమాజంలో ఏయే వర్గాలు ఎందుకు, ఎలా వ్యవహరిస్తాయి?... ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానమైంది ఈ పుస్తకం. 'ఇప్పటిదాకా గడచిన ప్రపంచ చరిత్ర అంతా 'వర్గ పోరాటాల చరిత్రే' అని ఇప్పటిదాకా ప్రపంచం ఎలా వుందో వివరిస్తుంది. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి! పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప!' అన్న నినాదంతో కర్తవ్య బోధ చేస్తుంది. మేడిపండు వ్యవస్థల పొట్ట విప్పి చూపుతుంది. ఒక అందమైన ప్రత్యామ్నాయాన్ని, మనకు తెలియని మరో ప్రపంచాన్ని మనముందు ఆవిష్కరిస్తుంది.

ఈ పుస్తకం దార్శనిక దృష్టిని, ప్రాపంచిక దృక్పథాన్ని ప్రసాదిస్తే, మరో పుస్తకం ఈ దార్శనిక దృష్టి ఆచరణ రూపాన్ని పరిచయం చేసింది. ఆ పుస్తకం కన్నడ రచయిత నిరంజన రాసిన 'చిరస్మరణ'. బ్రిటీష్ మలబారులో కయ్యూరు రైతు యోధులు ఉరికంబాలను ముద్దాడిన విషాద, వీరోచిత గాథ ఇది. తేజస్విని నదిలో ఈతలు కొట్టే కుర్రాళ్లు, పొలాల గట్ల వెంట అల్లరిగా కాలక్షేపం చేసే పసి కూనలు, ముందు జరిగే అకృత్యాలను మౌనంగా, అసహాయంగా భరించిన అమాయకులు, ప్రశ్నించడం అంటే ఏమిటో తెలియని నిరుపేదలు, పనిచేయడం తప్ప తల ఎత్తి చూడడం, తిరుగుబాటు చేయడం ఎరుగని మూగరైతులు ఒకే ఒక మంత్రంతో చైతన్య శిఖలై, ఉత్తుంగ తరంగాలై, పోరాట యోధులైన తీరు 'చిరస్మరణ' మన కళ్ల ముందు వుంచుతుంది. భూమికోసం, స్వేచ్ఛకోసం జపించి, తపించిన ఆ తరం యోధుల యజ్ఞం ఆ కథ. ఆ మంత్రం కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పిందే. కేరళ ఈ చివరిన మలబారు తీరంలో కయ్యూరు అనే గ్రామంలో అప్పు, చిరుకండడు అనే ఇద్దరు పదిహేను, పదహారేళ్ల నవయువకుల చిరస్మరణ. తొలుత ఇద్దరు. తర్వాత నలుగురు, పదుగురు. చివరకు ఆ గ్రామమే సంఘటితమైంది. సంఘమైంది. ఒకప్పుడు 'కయ్యూరు బావిలో కప్పలు' ఇప్పుడు చైతన్య జ్వాలయ్యారు. వారికిప్పుడు దేశంలో ఏం జరుగుతుందో తెలుసు. సప్త సముద్రాలకు ఆవల రెండవ ప్రపంచ యుద్ధం ఎలా నడుస్తున్నదో తెలుసు.

ఆ మంత్రాన్ని పఠించిన ఆ పిల్లలు మనకు తెలిసిన వారే. వారి జీవితాలూ మనకు తెలిసినవే. వారి పేదరికమూ, బాధలూ మనం చూసినవే. వారు మన పిల్లలే. ఎటుచూసినా మన జీవితమే. అందుకేనేమో ఆ కథలో అంతగా మమేకమైపోయాను. మన కళ్లముందే ఆడుకున్నారు. మనముందే చైతన్య గీతాలు పాడుకున్నారు. జానపదాలు పాడుకునే కణ్ణడు జన చైతన్య గీతాల బావుటానెగురవేశాడు. మనం చూస్తుండగానే ఆ పిల్లలంతా పిడికిళ్లు బిగించి, గళాలు సవరించి నినాదాలు చేశారు. మళ్లీ మన కళ్లముందే బ్రిటీష్ ముష్కర పాలన ఆ గళాలకు ఉరితాళ్లను బిగిస్తుంది. వారి శవాలను వారి కుటుంబాలకు ఇవ్వలేదు. వారు ఉరితీసింది ఒక స్వేచ్ఛా నినాదాన్ని, వారు హత్య చేసింది ఒక మార్పు గీతాన్ని, మనసు ఆర్ద్రమై, సంద్రమై, భావం ఉద్వేగమై, కళ్లు పొంగి, ఉప్పొంగి వివశుడనయ్యాను. ఎంత అన్యాయం? ఎంతటి దారుణం?

సమాజం అట్టడుగు పొరల్లో వచ్చిన సామాజిక మార్పు క్రమానికి ఈ నవల చిత్రిక పడుతుంది. మామూలు మనుషులు అసాధారణ వ్యక్తులుగా, శక్తులుగా మారే క్రమాన్ని మన కళ్లకు కడుతుంది ఈ నవల. ఒక సిద్ధాంతం ఆచరణ రూపం తీసుకునే ప్రక్రియ ఇందులో దర్శనమిస్తుంది. అప్పటిదాకా చదువుకున్న సిద్ధాంతాలు పాత్రలు ధరించి మన కళ్లముందు నిలబడితే 'చిరస్మరణ'. కమ్యూనిస్టు ఉద్యమాన్ని, దానికి నాయకత్వం వహిస్తున్న నాయకులను, చుట్టూ ఉండే సమాజాన్ని ఆకళింపు చేసుకోవడానికి, సమస్యలు, సంఘర్షణలు, సంక్షోభాల్లో మనం ఎవరి పక్షాన నిలబడాలో తెలుసుకోవడానికి ఈ పుస్తకాలు నాకు ఉపకరించాయి. ఇప్పటికీ ఎప్పటికీ ఆ పుస్తకాలను మరవలేను.

★



ఇటువంటి సందిగ్ధంలో వున్నప్పుడు కామ్రేడ్ ఆదిరెడ్డి 'కమ్యూనిస్టు ప్రణాళిక'ను నాకు పరిచయం చేశారు. తొలిసారి ఆ పుస్తకాన్ని పట్టి పట్టి చదివాను. ఒక్కొక్క పేరా రెండేసి సార్లు చదివాను. చదివిన అంశాలపై కామ్రేడ్ ఆదిరెడ్డితో గంటలు గంటలు చర్చలు. నాలో అప్పటిదాకా గూడు కట్టుకుని ఉన్న చీకటి పొరలేవో తొలగిపోతున్న భావన. నేను ప్రయాణించాల్సిన మార్గమేదో తెలిసిపోయిన చైతన్యం. డైలమా పటాపంచలవుతున్న ధ్వని. ప్రణాళిక కేవలం ఒక సామాజిక దర్శనమే కాదు, అనుభూతిని కలిగించే రిథమ్ ఏదో అందులో వుంది. బహుశా అది కవిత్వ లక్షణం కావచ్చు. ముడి మెదళ్లకు పదును పెట్టే చేవ ఆ దర్శనంలో వుంది. సామాన్యులను అసాధ్యులను చేసే శక్తి ఆ ప్రణాళికలో వుంది. ఇసుక గూళ్లు కట్టుకునే యువకులను యుద్ధ వీరులను చేసే మహత్తు అందులో వుంది. ఉన్నది ఉన్నట్టు స్వీకరించడం కాదు, మార్పుకోసం ప్రతినబూనమని బోధిస్తుంది. ప్రపంచం ఇప్పుడెలా ఉంది, ఇకముందు ఏమి జరగాల్సి ఉంది, ఏయే దశలను దాటుకుని ఇక్కడిదాకా వచ్చింది, సమాజంలో ఏయే వర్గాలు ఎందుకు, ఎలా వ్యవహరిస్తాయి?... ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానమైంది ఈ పుస్తకం. 'ఇప్పటిదాకా గడచిన ప్రపంచ చరిత్ర అంతా 'వర్గ పోరాటాల చరిత్రే' అని ఇప్పటిదాకా ప్రపంచం ఎలా వుందో వివరిస్తుంది. 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి! పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప!' అన్న నినాదంతో కర్తవ్య బోధ చేస్తుంది. మేడిపండు వ్యవస్థల పొట్ట విప్పి చూపుతుంది. ఒక అందమైన ప్రత్యామ్నాయాన్ని మనకు తెలియని మరో ప్రపంచాన్ని మనముందు ఆవిష్కరిస్తుంది.

విక్రమార్కురాలు!

'ఈవిడ పట్టువదలని విక్రమార్కురాలు!'

'ఎవరావిడ? ఏం చేసింది?'

'అరే... చెప్తూనే వున్నాం. పూర్తిగా వినకుండా మీపాటికి మీరు ప్రశ్నలు కురిపిస్తున్నారే! దక్షిణ కొరియాలో చా సో–సూన్ అనే మహిళ డ్రైవింగ్ లైసెన్స్ కోసం 2005 ఏప్రిల్ నుంచి పరీక్ష రాస్తూనే ఉంది. అందులో 100 మార్కులకు 60 మార్కులు వస్తే పాసైనట్టు. కానీ అన్ని మార్కులు రాకపోవడంతో విఫలమౌతూనే ఉంది. చివరకు 950వసారి 60 మార్కులతో పాసైంది. ఇంతకీ ఆమెకు ఎన్ని సంవత్సరాలో తెలుసా? 68 సంవత్సరాలు. ఈ పరీక్ష దరఖాస్తుల కోసం ఆమె ఇప్పటివరకూ 4,200 డాలర్లు ఖర్చుచేసిందట. ఇంత కష్టపడి ఆమె రాత పరీక్ష పాసైంది. కానీ డ్రైవింగ్ టెస్టు కూడా పాసైతేనే ఆమె చేతికి లైసెన్సు వస్తుంది. ఇంతకీ దేనికోసం ఈ లైసెన్సు అనుకుంటున్నారా? కూరగాయల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడం కోసం.'

తెలుసా!

బడా బ్రష్

మామూలుగా బొమ్మలేసే బ్రష్ ఎంతుంటుందండీ! మనం రాసుకునే పెన్నంత వుంటుంది. కానీ మీరు చూస్తున్న బడా బ్రష్ ఎంత పొడవుంటుందంటారు?! అలా చెప్పడం కష్టమేనా! పోనీ మమ్మల్ని చెప్పమంటారా! 12 అడుగుల పొడవుంటుంది. 'ఇంతకీ దీన్ని తయారుచేసిన ఘరానా వ్యక్తి ఎవరో?' అనుకుంటున్నారా? దాన్ని హి వెంజున్ అనే ఆర్టిస్టు రూపొందించాడు. అందుకోసం 300 గుర్రాల తోకల నుంచి వెంట్రుకలు సేకరించాడు. తనే సొంతగా చేసేశాడు. అంతేకాదండోయ్! ఈ మధ్యే ఓసారి ప్రత్యేకంగా ఎగ్జిబిషన్ పెట్టి మరీ బడా బ్రష్షును ప్రదర్శించాడు. అంతటితో ఆగక ఆ బ్రష్షుతో ఆర్ట్ కూడా వేసేశాడు. అలా ఆ పొడవాటి బ్రష్షుతోనే గిన్నిస్ రికార్డులకెక్కేశాడు.

ఖరీదైన బీరు

లండన్‌లోని ఒక రెస్టారెంటులో ప్రపంచంలోకెల్లా అత్యంత ఖరీదైన బీరుసీసాను బయటికి తీశారు. ఆ సీసాలో 12 లీటర్ల బీరు ఉంటుంది. అది 700 డాలర్లు పలుకుతుంది. దీనిలో బీరుకంటే సీసా ఖరీదే ఎక్కువ. వియిల్లీ బాన్ సిసోర్స్ అలె అనే పేరు గల ఈ బీరుసీసా పది సంవత్సరాల క్రితంది. ఇది పుల్లగా, తియ్యగా, చాక్లెట్ ఫ్లేవర్‌లో మత్తు కలిగిస్తుంది. అది వర్ణరహితంగానూ, కాషాయరంగులోనూ, నల్లగానూ ఉంటుంది. అవి మూడూ ఒకేలాగా పుల్లగా, వగరుగా, కొంచెం స్పైసీగా ఉంటాయి. ప్రత్యేకమైన సందర్భాల్లో దీనిని ప్రత్యేకంగా పుచ్చుకుంటారట. ప్రస్తుతం బెల్గో రెస్టారెంటు ఎగ్జిక్యూటివ్ చెఫ్ మూయిర్ పికెన్ దగ్గర ఈ రకమైన ఒక సీసా బీరు ఉంది. దాన్ని పోయడానికే ఇద్దరు మనుషులు కావాలి. ఇది చాలా అరుదైన బీరు. ఈ అలె బీరును 1995లో బెల్జియన్ సారా పరిశ్రమలో తయారుచేశారు. అప్పుడే మూడు బీరు సీసాలను అమ్మారు. కానీ ఒకటి మాత్రం అప్పటి నుంచి ఇప్పటి వరకు అలా ఉండిపోయింది. ఇప్పుడు మూయిర్ దాన్ని ఎవరికైనా ఇవ్వాలా, అమ్మకానికి పెట్టాలా అని డైలమాలో ఉన్నాడు. దీని తర్వాత అత్యంత ఖరీదైన బీరు సామ్యెల్ ఆడమ్స్ ఉటోపియా. బోస్టన్ బీరు కంపెనీ దీనిని తయారుచేసింది. దీని ఖరీదు 600 డాలర్లు.

మాంసం బంతి

ఏదో చేయాలి. ఎలాగైనా గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కాలి అనే తపనతోనే ఉంటారేమో కొందరు అనిపిస్తుంది ఇటువంటి విషయాలు చదువుతుంటే! మరి ఇప్పుడు ఏంచేశారా అనుకుంటున్నారా? ఇటలీలో నాన్ని అనే రెస్టారెంటు ఓనరు మాధ్యూ 222.5 పౌండ్ల బరువున్న మాంసపుబంతిని తయారు చేశాడు. ప్రపంచ గిన్నిస్‌బుక్ అధికారులు దీన్ని అతి పెద్ద మీట్‌బాల్‌గా గుర్తించి గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కించారు. అంతేకాకుండా అతగాడికి షీల్డును కూడా బహూకరించారు. ఒక నెల క్రితమే జిమ్మీ కిమ్మెల్ లాస్‌ఏంజిల్స్‌లో 198.6 పౌండ్ల మీట్‌బాల్‌ను తయారుచేశారు. ఆగస్టులో చేసిన 109 పౌండ్ల మీట్‌బాల్ రికార్డును అధిగమించడానికి జిమ్మీ ఆ మీట్‌బాలును చేశాడు. ఇప్పుడు మళ్లీ ఆ రికార్డును అధిగమించడానికి మాధ్యూ చేసిన ప్రయత్నం ఫలించింది.

కవిత్వమ్

పాబ్లో నెరూడ

తెలుగు : డా॥దేవరాజు మహారాజు

అప్పుడే ఆ వయసులోనే కవిత్వం
నన్ను వెతుక్కుంటూ వచ్చింది
ఎక్కడి నుండి వచ్చిందన్నది నాకు తెలియదు
వసంతం నుండా, నదీ ప్రవాహం నుండా
నాకు తెలియనే తెలియదు ఎప్పుడూ? ఎలా?
అవి పదాలు కావు, శబ్దాలు కావు, నిశ్శబ్దాలు కావు
ఏదో ఒక వీధిలో నిశీధి శాఖలో
ఒంటరి తిరుగు ప్రయాణంలో అనూహ్యంగా
ఇతరుల నుండా... ఎగిసిపడే జ్వాలా కీలల నుండా... తెలియదు.
నేనక్కడ ముఖం లేకుండా ఉన్నక్షణాన
అది నన్ను తాకింది.

ఏం చెప్పాలో నాకు తెలియలేదు
నా నోటికి ఏ పేరూ రాలేదు
కంటికి ఏ రూపమూ కనబడలేదు
కాని ఏదో ఆత్మలో కొట్టుకుంది
జ్వర జ్వరంగా అనిపించింది
మరిచిపోయిన నా రెక్కలతో
జ్వాలలకు గాలి విసిరినట్టయ్యింది
అప్పుడే నా మొట్టమొదటి సున్నితమైన
సుకుమారమైన చరణం రాశాను
కనిపించీ కనిపించనట్లు, విషయమేమీ లేకుండా
శుభ్రమైన అర్థరహితమైన ఏమీ తెలియని వాడి
స్వచ్ఛమైన వివేకం అది

అంతా అప్పడే అకస్మాత్తుగా స్వర్గద్వారాలు
తెరుచుకోవడం చూశాను
గ్రహాల నాడి కొట్టుకోవడం
నీడలకు చిల్లులు పడి, విచ్చుకుపోవడం
బాణాలు అగ్నిపూలు అల్లుకుపోవడం చూశాను
వీచే రాత్రి... విశ్వం... అందులో నేను!
అంతుపట్టని రహస్యపు ప్రతిబింబాన్ని
ఒక మహా శూన్యాన్ని మింగిన వాణ్ని
నాకు నేనే భావించుకున్న పవిత్రుణ్ని
చుక్కలతో గిరాగిరా తిరిగినవాణ్ని
వీడులై నా హృదయం... గాలుల మీద పగిలిన వాణ్ని

అప్పడే ఆ వయసులోనే కవిత్వం
నన్ను వెతుక్కుంటూ వచ్చింది

★

తలపుల తడిలో ...

వి.సూర్యారావు,



చినుకయి పోవాలని ఉంది
చినుక్కీ చినుక్కీ మధ్య
అడుగు అడుగు దూరంలో
మొక్కయి పోవాలని ఉంది.
పారుతున్న చినుకు చుక్కల్లో పిల్లకాలవల్లో
కాగితం పడవనయి బాల్యంలోకి
జారిపోవాలని ఉంది
అమ్మ తడవొద్దన్నా వర్షంలో
తడిచి తడిచి ముద్దయిపోయిన ఆ జ్ఞాపకాల్ని
మళ్లీ మళ్లీ తల్చుకొని మళ్లీ బాల్యంగా రూపొందాలని
జన్మించాలని ఉంది.
కారుచీకట్ల మేఘాలని చూసి భయపడి
బడిపాక కూలిపోతుందని జావకారిపోయే మా
మాస్టారు
పిల్లకూనలు తడవకూడదని
లాస్ట్ బెల్ మోగించి బడి వదిలేస్తే
మోగుతున్న బెల్‌శబ్దం చెవుల్లో దూరీ దూరక ముందే
నెత్తిన పుస్తకాలెట్టుకొని
గుంపులో గోవిందనయి ఓయని... అరుస్తూ
ఇంటికి దౌడు తీసిన ఆ రోజుల్ని తల్చుకొని
మళ్లీ మళ్లీ పరుగులెత్తాలని ఉంది.
బాల్యమయి పోవాలని ఉంది
ఇపుడు అనాకారిగా వయసు పెద్దతనం
మీద మీదకొస్తుంది .
ఆవేదన అయాచితంగా అక్షరరూపం నేర్చింది
అక్షరం నా గుండెకి ప్రాణవాయువుని ధారపోస్తుంది
బతుకంటే ఇప్పుడు జీవనపోరాటం
బతుకంతా ఇపుడు నిరంతర ప్రయాణం
బతకడమంటే ఇపుడు బతకనేర్వడం
ఇమడలేక వేగలేక ఈ సమాజంలో
నిరంతరం నన్నునేను హత్య చేసుకోవడం
జీవితమంటే ... ఇదికాదు
ఒకనాటి నా బాల్యం
చినుకులో చినుకయి పోవాలని కోరుకోవడం
ఆ చినుకు చుక్కల మధ్య
నేనో మొక్కనయి కాగితం పడవనయి
కాసేపయినా ఆ జ్ఞాపకాల్లోకి జారిపోయి
బతికిపోవడం.

★



అమ్మమ్మ కడియాలు

- గనారా

గోలెంలో మోచేతి వరకు చేయిదించి, కుడితి కలుపుతూ, తెల్లవారిందని హడావిడి పడుతున్నాడు గొల్ల అప్పన్న. క్రితం రాత్రి ఉడిపి భోజనం హోటల్ దగ్గరే నడి రేతిరి దాకా ఉండిపోయాడు. ఆ వీధిన హోటల్‌లో మిగిలిన పదార్థాలను రిక్షావాలాలు, బిచ్చగాళ్ళు తక్కువ ధరకు కొనుక్కొని కడుపునింపుకుంటారు. అప్పన్న మాత్రం పశువులకు కుడితిగా ఉపయోగపడుతుందని కడుగు, గంజి తెచ్చుకుంటాడు. కాస్త చనువు ఎక్కువ. ఐదు లీటర్ల పాల ఖాతా కూడా ఉంది. రోజులు మారిపోయాయి. గడ్డి కొనాల్సిన పరిస్థితి దాపురించింది. చిట్టు, తవుడు ధరలు బాగా పెరిగాయి. గంట్లు, బొబ్బర్లు ఏనాడో మరిచిపోయాడు. అక్కడక్కడా దొరికే పచ్చగడ్డి - ఎండు గడ్డి! బలమైన ఆహారం ఇవ్వలేకపోతే గొడ్లు పాలు ఎలా ఇస్తాయి!

భార్య నూకాలుతల్లి పేడకళ్ళు ఎత్తి శుభ్రం చేసుకుంటుంది. పశువుల పాకకు దగ్గరగా ముసలి అమ్మమ్మ ఖళ్, ఖళ్ మని దగ్గుతుంది. కుంపటి ఆరిపోయిందని సొణుగుడు.

"వెళ్ళి లేపు ప్రవేటికి వెళ్ళడా!" భార్యనుద్దేశించి అరిచాడు అప్పన్న.

"రాత్రి పొద్దుపోయిందాకా చదివేడు. నువ్వు పాలుతీయ్యి. ఆడే లెగుస్తాడు". చలిగాలి - తూర్పు ఆకాశంలో ఒకేఒక నక్షత్రం కనిపిస్తుంది. బహుశా ఐదున్నర కావొచ్చు.! తనకే బద్దకంగా ఉంది. కుర్రాడు చదువంటే మాటలా! మెదడు కష్టం చాలానే ఉంటుంది. పైకి తెలియదు కాని!

అప్పన్న తనలో తానే అనుకుంటూ గేదె పొదుగుని కడిగి పాలు పితుకుతున్నాడు. "ఒరే! అప్పన్న లేగ దూడకు పాలు వదులు. అన్నీ పితికేస్తావా!"

"లేదే!"

రోజు రోజుకు పాలు తగ్గుతున్నాయి. ఒక్కోసారి ఏదో ఒక ఖాతాకు నాగా పెట్టవలసి వస్తుంది. కక్కుర్తిపడి నాలుగు నీళ్ళ చుక్కలు కలిపామా! ఇట్టే పసిగట్టేస్తారు. ఇలా ఈ వ్యాపారం ఎంతకాలం సాగుతుంది? సంసారం ఏలా ఈడ్చాలి!

అతనికి అర్థం కాని పరిస్థితి. ఏ బర్రె కూడా రెండు మూడు లీటర్ల పాలు ఇవ్వలేదు. అంతకు మించి వాటికి శక్తిలేదు.

రెండేళ్ళ క్రితం వరకూ రెండెకరాల మెరక రైతు. వంకాయ, బీరకాయ, టమాట సాగు చేసేవాడు. వేరుశనగ వేసేవాడు. పాడికి లోటు లేదు. సంసారంలో ఒడుదుడుకులు అట్టే ఉండేవికావు. ఈ మధ్య కాలంలో పల్లం కన్నా మెరక భూములే ఎక్కువరేటు పలికాయి. ఇప్పుడు అన్నీ ఇళ్ళస్థలాలే! అప్పన్న హెచ్చు ధరకే భూమిని అమ్మాడు. కాకపోతే గొడ్లకి, తన కాపురానికి 10 సెంట్లు ఉంచుకున్నాడు. పొలం అమ్మిన దానితో తెలివిగా కాస్త దూరమే అయినా 10 మైళ్ళ అవతల ఐదు ఎకరాలు కొన్నాడు. తన తెలివితేటలకు, గడుసుతనానికి మురిసిపోయేవాడు. ఆ తెలివి తేటలను అందరికీ పంచాడు పాపం!

నిదానంగా పోవలసిన హైవేరోడ్డు ఎలైన్‌మెంట్ మారి తన భూమిలోంచి దూసుకు పోయింది. ఆ దెబ్బకు విలవిల్లాడి పోయాడు. ఎక్కి ఎక్కి ఏడ్చాడు. లీడర్ల చుట్టూ తిరిగాడు. ఫలితం లేదన్నారు.

భార్య తెగ ఏడుస్తూనే అతన్ని ఓదార్చేది. అమ్మమ్మ కాలం, కర్మం కలసిరాలేదని సమాధానపరిచేది.

పదో కలాసు కొడుకు తన కలల్ని ఏకరువు పెట్టేవాడు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టాలని ఏవరో చెబితే భూమికి వచ్చిన నష్టపరిహారంతో కూతురి పెళ్ళి చేశాడు. ఇక ఆశలన్నీ కొడుకుపైనే.

తనకుమల్లే భూములు అమ్ముకున్న రైతులు తలో దిక్కుకు పోయారు. ఐదేళ్ళ క్రితం ఉన్న పక్క రైతులు, స్నేహితులు లేరు. బంధువులు చెదిరిపోయారు. గ్రామంలో జరిగే సంబరాలకు, పెళ్ళిళ్లకు, పేరంటాలకు కలసుకోవడమే! అంతకుమించి సంబంధాలు లేవు. ఎవరికి ఎవరో!

కాలం చాలా వడిగా మారిపోతుందని అప్పన్నకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. పాడిపంటలపై ఆధారపడే బక్కరైతు జీవితం అంతేగామరి.

చుట్టుపక్కల కనుచూపుమేర పచ్చటి పొలాలు ఉండేవి. ఆ గడ్డి చేలల్లో తెల్లటి మేఘాల్లా ఆవులమందల మూపురాలు కదులుతుంటే తన్మయత్వంతో చూసేవారు. కోల సంబరం పాటలో కృష్ణుడిలా ఫీలయ్యేవాడు గొల్ల అప్పన్న.

కొంత దూరంలో ప్రభుత్వ భూమి వంద ఎకరాలు. పల్లం మెరక ఉండేది. దాన్ని గురించి తనకు వూహ తెలిసినప్పటి నుండి చాలా గొడవలు, కొట్లాటలు జరిగాయి. మాల మాదిగలు మరికొన్ని కులాల్ని కలుపుకొని భూపోరాటం చేశారు. అందరికీ న్యాయం జరగాలి కాబట్టి పశువులకు గడ్డి బీళ్ళుగా వదిలేద్దామని రాజకీయ దృష్టి కలిగిన నాయకులు అన్నారు. కులమతాలు, రాజకీయాలు లేని ఆ మూగ జీవాలు సఖ్యతతో జీవించేవి.

కాని దానిని కాస్తా ఈనాడు మంత్రి గారి అల్లుడి ఫ్యాక్టరీకి ప్రభుత్వం కేటాయించింది. వారు దర్జాగా ఫెన్సింగు వేసి గార్డుల్ని

కాపలా పెట్టారు.

◆◆◆

విజిల్ విని తుళ్లి పడ్డాడు అప్పన్న.

శానిటరీ ఇన్‌స్పెక్టర్!

'వీడితో వేగలేక పోతున్నాం అనుకున్నాడు. పశువులు రోడ్లపై వస్తున్నాయంటాడు. అది వేసే పేడ వల్ల దోమలు పెరుగుతాయట, రోగాలు వస్తాయట. అప్పన్నకు ఇది చాలా తలపోటుగా ఉంది. తరతరాలుగా ఇక్కడే ఉన్నాడు. పట్టణం తన దాకా పెరిగింది కానీ, తను పట్టణంలోకి పోలేదు! ఈ వృత్తిని, ఈ అనుబంధాన్ని వదిలి ఎక్కడికి పోగలడు? పల్లెలు పట్టణాలుగా, పట్టణాలు సిటీలుగా అవుతుంటే ఈ వృత్తులు ఎక్కడికి పోవాలి! నెలకో, రెండు నెలలకో గొడ్లను తోలుకుని పోవడం, బందుల దొడ్డిలో పడితే జరిమానా కట్టి తెచ్చుకోవడం. బతుకే కష్టమైపోయింది. "ఏరా గొల్లా నీకు ఎన్ని సార్లు చెప్పాలి. ఈ జన్మకు బుద్ధిరాదా! "

"చూడు ఎన్ని కంప్లయింటులు వచ్చాయో!"

శానిటరీ ఇన్‌స్పెక్టర్ రుసరుసలు మొదలు పెట్టాడు.

"అయితే నేనేటి చెయ్యాలా? ... వూరు వదిలి పోవాలా!"

"నీ తాతల నాటి కాలం కాదు.. ఇప్పుడు టౌన్ అయిపోయింది. రోడ్లు కరాబు చేస్తున్నావని కమిషనర్ సీరియస్ అవుతున్నారు. ఎప్పుడూ పాడే పాటే!

అ రోజు గొడ్లను వూరవతల అడివిలో వదిలి రమ్మని కలెక్టర్ ఆర్డరు. నూకాలుతల్లి నెత్తిన పిడుగు పడినట్లయింది.

"ఏందయ్యా ఇన్‌స్పెక్టర్! పెనాల్టీ కట్టి రెండునెలలు కూడా అవ్వలేదు. మళ్ళీ ఇప్పుడు కాగితాలు పట్టుకొచ్చావా! నీకూ పిల్లాపాపలు ఉన్నారు కదా! మేము ఎట్లా బతికేది?"

రెండు మూడు సార్లు నూకాలు తల్లితో అనుభవం అయిపోయింది. అందుకే స్వరం మార్చాడు శానిటరీ ఇన్‌స్పెక్టర్.

"నేను నీలాంటి వాడినే నా చేతుల్లో ఏముంది నూకాలుతల్లీ! అందరూ పిటీషన్లు పెడుతున్నారు. నా డ్యూటీ నేను చెయ్యాలి కదా!".

"ఏందయ్యా నీ ఉద్యోగం మా బతుకులతో చెలగాటమా!" అందుకుంది నూకాలుతల్లి.

"మేము కాని పని చేస్తున్నామా! అలాంటి వాళ్ళ మీద కేసులు పెట్టు. పాల యాపారం కదా మేము చేసేది. ఇది అందరికీ ఉపకారమే".

గొల్ల అప్పన్న కోపంతో దూసుకొచ్చాడు. వ్యవహారం మారిందని గ్రహించిన నూకాలు తల్లి స్వరం మార్చి, "బాబు ఈ సారికి ఏదో సర్దిచెప్పుకో! పిల్లాడికి ఫీజు కట్టాలి" అంది. "నా కొడుక్కీ ఫీజు కట్టుకోవాలి. నీ ఆదాయం కన్నా మా జీతాలేమీ పెద్దవి కావు! అలాగని ఇరుగు పొరుగువారికి ఇబ్బంది కలిగిస్తామా!"

"ప్రతినెలా వచ్చి ఇలా ఇబ్బంది పెట్టడం భావ్యం కాదు. మీలాంటి చిన్న చిన్న ఉద్యోగుల ఖాతాలే ఉన్నాయి. ఒక్కొక్క నెల్లో డబ్బులు ఇవ్వలేక పోతున్నారు".

ఎదుటి వారికి ఎలా జాలికలిగించాలో నూకాలు తల్లికి బాగా తెలుసు.

"నువ్వు లోపలికి ఎల్లవే ఎలా తోలుకుపోతాడో నేనూ చూస్తాను" అంటూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మీదకు అప్పన్న దురుసుగా వెళ్ళాడు.

"అప్పన్నా! గవర్నమెంటు మనిషి మీదకు వస్తే ఏం జరుగుతుందో తెలుసా!"

"జైలుకు పోతాను అంతేనా?"

అప్పటికే నలుగురు పోగు పడ్డారు. అప్పన్నకు సపోర్టుగా గౌడు రాంబాబు వచ్చాడు. చుట్టుపక్కల గొర్రెలూ, మేకలూ మేపుకొనే కాపరులు వచ్చి చేరి అందరూ ఏకమయ్యారు.

ధైర్యంతో అప్పన్న కేకలు వేశాడు. శానిటరీ ఇన్‌స్పెక్టరుకు అవమానం జరిగింది.

"ఇప్పుడే పోయి పోలీసుల్ని తీసుకువచ్చి జీవాలన్నిటినీ అడవికి తోలుకు పోతాను" అంటూ తన సెకండ్ హేండ్ హీరోహోండాతో పోయాడు.

కల్లుదింపే సరంజామా పక్కన పెట్టి "నీవు అలా దూకుడుగా ఉండకూడదురా అప్పన్న" అన్నాడు గౌడు.

"ప్రతినెలా ఈడితో చచ్చిపోతున్నాను - ఈ దారి లేకపోతే ఈ సంసారం ఎలా నడిచేది.

అప్పన్న గొంతు పూడుకుపోయింది.

దగ్గదస్వరం అయింది.

"నా బాబు నాకు, తమ్ముడికి 100 తాళ్ళు ఇచ్చాడు. పన్నుకట్టినా యజమానికి తృణమో ఫలమో ఇచ్చాను. ఎంత డబ్బు చూశాను. కోడి కూసే జాము నుండి పొద్దు కుంగే దాకా తీర్థమే జరిగేది కాదూ! అది చూసే కదా! నాకు పిల్లనిచ్చారు".

అది నిజమే, తమ కుల వృత్తులు చేసుకుంటూ సమాజంలో ఎంతో గర్వంగా తిరిగేవారు. పోలీసులు, చట్టం తనని మందలించిందే కానీ బతుకు తీసేయలేదు. ఇప్పుడు ఇళ్లస్థలాల యాపారం తెర పైకి వచ్చింది. అమాంతంగా భూమి ధర పెరిగింది. దానితో రాజకీయ నాయకులు ప్రవేశించారు. ఫ్యాక్టరీలకు, సెజ్‌లకు వేలాది ఎకరాలను తన్నుకుపోతున్నారు.

గ్రామాలకు గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. కమ్మరి, కుమ్మరి, చాకలి ఎక్కడ? వారు ఏ రూపంలోకి మారి పోయారు? వారి భూములు, నివాసాలు ఎక్కడ? ఈ సమాజ ఔన్నత్యంలో కీలక భూమిక పోషించిన శక్తులు కనుమరుగు కావల్సిందేనా! ఆధునిక సాంకేతిక రంగాల మాటున దోపిడీ శక్తులు వినాశనాన్ని వేగిరపరుస్తున్నాయా?

ఈ ప్రశ్నలు గౌడు రాంబాబుకు గానీ, గొల్ల అప్పన్నకు గానీ తెలియదు. అదిగో ఆ పాకలో ఉన్న అనుభవానికి తప్పితే!

"నీవు ఎల్లవయ్యా! పసిగుడ్డులు పాలకు ఎదురుచూస్తుంటారు" నూకాలుతల్లి హెచ్చరించింది.

రెండు పాలక్యానులు సైకిలుకు తగిలించి రుసరుసలాడుతూ అప్పన్న వెళ్ళాడు.

"ఒరే తమ్ముడూ - నీ పని చూసుకొని మళ్ళీ ఇలారారా! గొడవ పడతాడేమో! నేను కమిషనరు ఇంటికి పోయి వస్తాను" అంది నూకాలుతల్లి.

"ఒరే ఆ ముసలిదానికి కాసిన్ని టీ చుక్కలు ఇవ్వు నేను బయటికి పోయి వస్తాను" కొడుకును ఉద్దేశించి కేక పెట్టింది. ముసలి అమ్మమ్మ గౌడు రాంబాబుని పిలిచింది. పదినిమిషాలు అసహనంగానే విన్నాడు.

"నేను చెప్పినట్లు చెయ్యరా! బిడ్డ వస్తే పడనియ్యడు... పొద్దెక్కింది. కంసాలి బజారులో పనులకు పోతాడు" రాంబాబు విసుక్కుంటూనే కదిలాడు.

కొంత బరోసాతో నూకాలుతల్లి తిరిగి వచ్చి వంట పనిలో పడింది. తనలో తాను తిట్టుకుంటూ నిరసన తెలియజేస్తుంది. ఎందుకన్నా మంచిదని మున్సిపల్ ఆఫీసుకు వెళ్ళిన అప్పన్నకు గౌడు కనిపించాడు. విషయం తెలిసింది. రగిలిన కోపంతో ఇంటికి చేరాడు.

అమ్మమ్మను చూడగానే కోపంపోయి జాలి కలిగింది. తల్లి, తండ్రి కాలం చేసినా ఆ రెండు ఎకరాలు పరులపాలు కాకుండా ఎలా కాపాడి తనకు అప్పగించిందో తెలుసు. ఎంత శ్రమ చేసిందో . అప్పన్నకి కళ్ళముందు కదలాడింది. కడియాలు లేని అమ్మమ్మకాళ్ల దగ్గర కూర్చుండి పోయాడు.

ఇన్‌స్పెక్టర్ కొడుక్కు కూడా స్కూలు జీతం కట్టాలి కాబోలురా! జీతగాళ్ళు మనమీదా ఆధారపడతారు. వాడి అవసరం వాడిది. నాకు ఇప్పుడు ఈ సోకులెందుకు? ఎవరో ఒకరి బాగుకు ఉపయోగపడాలిగాని! దాన్ని లంచం అంటే ఎలా! మానవ సంబంధాల మనుగడలో అవసరం ఏ స్థితికి లాక్కుపోతుందో అర్థమైంది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ భార్య ఒడ్డించిన భోజనంవైపు చూడలేక కన్నీళ్ళతో అపరాధ భావనతో లేచి చాటుకుపోయాడు.

★

సినిమా కబుర్లు

చెరగని చిరునామా 'చే' చిత్రం

ఇంతకు ముందు వచ్చిన 'చే' "మోటార్ సైకిల్ యాత్ర" ఒక చిన్న సినిమా. ఇటీవలే వచ్చిన "చే" అత్యంత సమగ్రమైన - ఆ సాహస జీవితపు సమగ్ర సినీ చిత్రంగా చెప్పవచ్చు. ఇది రెండు భాగాలుగా ఉంది. ఒక్కొక్కటి గంటన్నర నిడివి - మొత్తం మూడు గంటల సినిమా. ఒక విప్లవ వీరుడి జీవితాన్ని దానితోపాటు గెరిల్లా పోరాట భయంకర బీభత్స రూపాన్ని, దానిలో అంతర్గతంగా ఉన్న మహోన్నత మానవతా దృక్పథాన్ని -ఇంత వాస్తవికంగా-ఇంత సమగ్రంగా, ఇంత సానుభూతితో-తీసిన పూర్తి నిడివి చిత్రం ఇదేనేమో!

-డా॥వైఆర్‌కె.




స్టీవెన్ సోడెన్‌బర్గ్


బెనీసియో డెల్ టోరో

ప్రతి ఏటా ముంబై నగరంలో - ముంబై ఫిలిం ఫెస్టివల్ కోలాహలంగా జరుగుతుంది. ఇది పదకొండో సంవత్సరం. అక్టోబరు 29న ప్రారంభమైంది. దాని ఓపెనింగ్ - ప్రఖ్యాత దర్శకుడు స్టీవెన్ సోడెన్‌బర్గ్ చిత్రం - "ది ఇన్‌ఫార్మంట్" ప్రీమియర్‌తో జరిగింది.

స్టీవెన్ సోడెన్‌బర్గ్ - "ఓషెన్‌స్ ఎలివెన్", "ట్రాఫిక్" లాంటి పాపులర్ చిత్రాల దర్శకుడు, అనేక(గ్రామీ) అవార్డులు పొందిన కొత్తతరం దర్శకుడు. అతడు తీసిన ఇటీవలి సంచలన చిత్రం "చే". దీనిలో చేగువేరా పాత్రధారి 'బెనీసియో డెల్ టోరో' 2008 కేన్స్ ఫెస్టివల్‌లో బెస్ట్ యాక్టర్ అవార్డు గెలుచుకున్నాడు.

ఈతరం పాఠకులకు ఎర్నెస్టో-చే-గువేరాను కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. 20వ శతాబ్దపు అత్యంత ప్రఖ్యాతి గాంచిన దక్షిణ అమెరికాకు చెందిన విప్లవ వీరుడు. ఆయన జననం 1928 (జూన్ 14న)లో అర్జెంటీనా దేశంలో. కాల్చి చంపింది 1967 అక్టోబరు 9న బొలీవియా దేశంలో. 42 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ చేగువేరా బొమ్మలతో - టీ షర్టులు, టోపీలు, మన దేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక దేశాలలో (చివరికి అమెరికాలో కూడా) యువతరానికి పెద్ద క్రేజ్. విచిత్రమేమిటంటే వాటిని ధరిస్తున్న చాలా మందికి ఆయన గురించి ఏమీ తెలియదు! వామపక్ష ఉద్యమంలో సంబంధం ఉన్నవారు ఆయన "బొలీవియన్ డైరీ" అయినా చదివి ఉంటారు. 'చే' గురించి, ఆయన సహచరుడు ఫైడెల్ కాస్ట్రో గురించి, క్యూబా విమోచనలో వారి గెరిల్లా పోరాట సాహస గాథల గురించి -ప్రపంచంలోని అనేక భాషల్లో ఎంతో సాహిత్యం వచ్చింది.

ఇంతకు ముందు వచ్చిన 'చే' "మోటార్ సైకిల్ యాత్ర" ఒక చిన్న సినిమా. ఇటీవలే వచ్చిన "చే" అత్యంత సమగ్రమైన - ఆ సాహస జీవితపు సమగ్ర సినీ చిత్రంగా చెప్పవచ్చు.

ఇది రెండు భాగాలుగా ఉంది. ఒక్కొక్కటి గంటన్నర నిడివి - మొత్తం మూడు గంటల సినిమా. ఒక విప్లవ వీరుడి జీవితాన్ని దానితోపాటు గెరిల్లా పోరాట భయంకర బీభత్స రూపాన్ని, దానిలో అంతర్గతంగా ఉన్న మహోన్నత మానవతా దృక్పథాన్ని -ఇంత వాస్తవికంగా-ఇంత సమగ్రంగా, ఇంత సానుభూతితో-తీసిన పూర్తి నిడివి చిత్రం ఇదేనేమో!

మొదటి భాగం

ఫైడెల్ కాస్ట్రో - చేగువేరా మొదటిసారిగా మెక్సికోలో కలుసుకుంటారు. వారి మార్క్సిజంపై, క్యూబా విముక్తి అంతిమ లక్ష్యాల్యపై వారి మధ్య జరిగిన చర్చ - చాలా కొద్ది మాటల్లో చూపించాడు. తర్వాత వారు మార్క్సిజంపై, క్యూబా విముక్తి అంతిమ లక్ష్యాలపై గ్రాన్‌మా- బోటుపై క్యూబాలోని సియోర్రా పర్వత ప్రాంతాలకు చేరడం, 82 మందితో బయలుదేరి, 16 మంది మాత్రమే మిగలడం-అక్కడి నుండి, స్థానికంగా ఉన్న శక్తుల సహాయంతో-మనుషులను, ఆయుధాలను సమకూర్చుకోవడం ఉంటుంది. ఫైడెల్, చేలతోపాటుగా గెరిల్లా నాయకులుగా రావుల్ (ప్రస్తుత క్యూబా అధ్యక్షుడు, ఫైడెల్ సోదరుడు), అల్మీడా, కామిలో, నికో తదితర యోధులు తలొక గెరిల్లా దళాన్ని నడిపించడం-భీకరమైన అడవులు, కొండలు, సెలయేర్లలో వారి పయనం - 'క్యూబా - నియంత బాటిస్టా సేనలతో పోరాట ఘట్టాలు - వారు ఎదుర్కొన్న కష్టాలు, నష్టాలు, గాయాల మధ్య విజయాలు అత్యంత ఆసక్తికరంగా చూపిస్తాడు. ఆ పోరాటపథంలో - ఉబ్బసంతోనే - ఎన్నో సాహసాలు చూపిన 'చే'కు - కాస్ట్రో - తన తర్వాతి కమాండెంట్ స్థానాన్ని ఇవ్వడంలాంటి ఘట్టాలు ఉంటాయి. వారి పయనంలో ఒక గ్రామంలో దళాలకు దారి చూపిస్తానంటూ వచ్చిన ఒక యువతి "అలీడా" ఆయనకు సన్నిహితురాలవుతుంది (విప్లవం విజయం అయిన తర్వాత 'చే' పెళ్లి చేసుకుంటాడు).

క్యూబన్ కమ్యూనిస్టు పార్టీతో - సంబంధం పెట్టుకోవడం, దానివల్ల వచ్చే ప్రయోజనంపైనా చర్చ చూపిస్తాడు.

గెరిల్లా దళాలలోకి కొత్త వారిని చేర్చుకునే సందర్భంలో తీసుకున్న జాగ్రత్తలు - వారి తెగువకు పెట్టిన పరీక్షలు - వారికి తర్ఫీదు ఇచ్చిన వైనం - విద్రోహులకు వేసిన శిక్షలూ చూపిస్తాడు.

1959 జనవరి 1న బాటిస్టా పారిపోవడం- సైన్యం లొంగిపోవడం - ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం- అందులో 'చే'కు ముఖ్యమైన మంత్రి పదవి ఇవ్వడం చూపిస్తాడు. 1966లో తను క్యూబాను వదిలి - బొలీవియాలో గెరిల్లా పోరాటం ద్వారా - అమెరికా తొత్తుగా ఉన్న నియంత 'బారియోంటోస్' నుండి ఆ దేశాన్ని విముక్తం చేయాలని నిర్ణయించుకోవడం - అందుకు సన్నాహకంగా బట్టతలతో నెరిసిన వెంట్రుకలతో మారువేషంతో - ఆఖరిగా ఒకసారి భార్య 'అలీడా'ను కలుసుకుని - పిల్లలను చూసుకుని - ఆమె ఒడిలో కాస్త తలవాల్చడం- నాటకీయంగా చూపిస్తాడు.

మధ్యలో 'చే' ఐరాస జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రసంగం - ఇతర దేశ ప్రతినిధుల స్పందన, అద్భుతంగా చిత్రీకరించి క్లిప్పింగ్స్‌లో చూపిస్తాడు.

రెండో భాగం

ప్రారంభంలో - ఫైడెల్ కాస్ట్రో తన పార్టీ కేంద్రకమిటీ సమావేశంలో 'చే' రాసి వెళ్లిన ఫేర్‌వెల్ లెటర్ చదివి వినిపించడం చూపిస్తాడు. ఆ ఉత్తరంలోని కొన్ని ముఖ్య వాక్యాలను చదివి వినిపించడం చూపిస్తాడు. ఆ ఉత్తరంలోని కొన్ని ముఖ్య వాక్యాలను మనకు వినిపిస్తాడు.

'చే' నకిలీ పాస్‌పోర్టులతో 'రామోన్' అనే మరో పేరుతో బొలీవియా రాజధాని 'లా-పాజ్' చేరుకుంటాడు. ఒక హోటల్లో బస చేస్తాడు. అక్కడ నగరంలోని భాగ్యవంతుల విలాస జీవితం చూస్తాడు. ముందుగానే రక్షణ స్థావరం (ఫైడెల్ సహాయంతో) ఒక తోటలో ఏర్పాటై ఉంటుంది. అక్కడికి తమ మనుషులను సరంజామాను చేరవేయడంతోబాటు తనతో వచ్చే మిగతా గెరిల్లా సైనికులను కలుసుకుంటాడు. అక్కడి నుండి బొలీవియాలోని 'కాకులు దూరని కారడవి'లోకి చేరతారు.

అత్యంత ఉత్సుకత కలిగించే ఘటనలు అక్కడి నుండి మొదలౌతాయి.

వారి అడవిలో ఉన్న చిన్న గ్రామాల్లోని ప్రజలకు తాము ఎవరికోసం ఈ పోరాటం చేస్తున్నామో చెబుతూ పోతారు. మీకు విద్యా వైద్య సదుపాయాలు కల్పించడం, కాస్త మెరుగైన జీవితాన్ని ఇవ్వడం - ఇలా వారికి అర్థమయ్యే మాటల్లో చెబుతారు. వారి నుండి ఏ చిన్న సాయం తీసుకున్నా తగిన ప్రతిఫలం ఇస్తూ ఉంటారు. 'చే' తన సహచరులకు ప్రత్యేకించి చెబుతాడు. ఆ ప్రజలతో ఎలా మర్యాదగా ఉండాలో, వారి మహిళలను ఎలా గౌరవించాలో బోధిస్తాడు.

ఆద్యంతం 'చే'ను ఉబ్బసం బాధిస్తూ ఉంటుంది. ఏవో మందులు, ఇంజెక్షన్లు తానే తీసుకుంటూ ఉంటాడు. అయినా మొక్కవోని ధైర్యంతో తన సహచరులను తాను ముందుండి నడిపిస్తాడు. ప్రభుత్వ సైన్యాలతో తలపడుతూ ఉంటాడు.

మరోవైపు - బొలీవియా సైనిక నియంతకు అమెరికన్ సి.ఐ.ఏ అన్ని రకాల సహకారం అందిస్తూ ఉంటుంది. ఇక్కడ గెరిల్లా పోరాటం - క్యూబాలో ఉన్నంత ప్రోత్సాహకరంగా సాగదు. స్థానికంగా చాలా తక్కువగా గెరిల్లా దళాలలోకి చేరుతుంటారు. వారిలో ఎవరిని నమ్మవచ్చో తెలియదు. తనను పరాయి దేశస్థుడుగా చూస్తారు. స్థానిక గ్రామస్థుల సహకారం అంతంత మాత్రమే. బొలీవియన్ కమ్యూనిస్టు పార్టీ - సోవియట్ ప్రభావంలో ఉంటుంది. 'శాంతియుత సహజీవన' సిద్ధాంతకర్తలకు గెరిల్లా పోరాటం అంటే - విప్లవాన్ని ఎగుమతి చేయడమే. కనుక 'చే'కు సహకరించడంలో తటపటాయింపు. మందులకు, ఆహారానికి, ఆయుధాలకు, చివరకు మానవవనరులకు కూడా బయటి నుండే - క్యూబా నుండి - సహాయం రావాలి. ఒక దశలో అవి కూడా తెగిపోతాయి.

దానితో గెరిల్లాలకు తిండి కూడా దొరకని పరిస్థితి. ఆకలితో అల్లాడిపోతారు. అసహాయులుగా 'చే' వంక దీనంగా చూస్తారు. ఫ్రాన్స్ నుండి వచ్చిన - రెగిస్ డిబ్రే (జర్నలిస్టు పేరుతో వచ్చిన-జీన్‌పాల్ సార్త్ర్ శిష్యుడు) - కలుస్తాడు. తమ పోరాటం గురించి ఫ్రెంచి ప్రజలకు తెలియజేయమంటాడు 'చే'.

పూర్తిగా అసమానమైన యుద్ధం. అడుగడుగునా స్థానిక గూఢచారులు. ప్రభుత్వం వారికి కావలసినంత డబ్బు ఆశ చూపిస్తుంది. ఒక కుగ్రామంలో రైతు ద్రోహంతో - సీనియర్ల దళం పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుంది. మిగిలినవారు కాళ్లీడ్చుకుంటూ - కొండలు, గుట్టలు, సెలయేళ్లు దాటుకుంటూ - కాస్త సేద తీర్చుకునే ప్రదేశం కోసం వెతుక్కుంటూ పోతూ ఉంటారు.

మొత్తం సినిమాలో ప్రేక్షకులను కట్టిపడేసే ఘట్టం ఆఖరి పోరాటం. అత్యంత బీభత్సంగా ఉంటుంది. పైన విమానాలు - అధునాతన ఆయుధాలతో కాల్పులు, బాంబులు. చెట్ల చాటున పొజిషన్ తీసుకుంటూ, తమ పరిమిత ఆయుధాలతో గెరిల్లా వీరుల ప్రతి కాల్పులు. ముఖ్యంగా ఆ ఘట్టంలో 'చే' వేషధారి నటన నిజంగా అద్భుతం! వర్ణనాతీతం. "చే" మాగజీన్‌లో తూటాలు అయిపోతాయి. చివరకు తన పిస్టల్‌తో - కాల్చుకుంటూ పోతాడు. సైనికుల పటాలం చుట్టుముడుతుంది. 'చే'ని 1967 అక్టోబరు 8న ఒక పల్లెబడిలో కాళ్లూ చేతులూ కట్టేసి బంధిస్తారు. రాజధానికి వార్త వెళ్తుంది. తాము వచ్చేవరకూ అక్కడే ఉంచమంటారు.

అలా నిస్సహాయుడిగా గోడకు చేరగిలబడి వున్న కొదమసింహం - "చే'ని చూస్తే కాపలా ఉన్న యువసైనికుడికి, ఒక పక్క ఆశ్చర్యం, ఒక పక్క సానుభూతి. దగ్గరకు వచ్చి- సిగరెట్టు కాలుస్తావా?' అంటాడు. రెండు గుక్కలు తన చేతిలోదే ఇస్తాడు. అక్కడ సంభాషణ ఆసక్తికరంగా ఉంటుంది. 'మీది క్యూబానా?' అని అడుగుతాడు. "అవును - కానీ దక్షిణ అమెరికాలోని అన్ని దేశాలూ నావే" అని జవాబిస్తాడు. 'మీకు దేవుడి మీద నమ్మకం ఉందా?' అంటే "మానవుల మీద పూర్తి నమ్మకం" అంటాడు. 'భార్యాపిల్లలు ఉన్నారా?' అంటే 'అవును' అని జవాబిస్తాడు.కట్టిన తాళ్లు విప్పడానికి కూడా అతడు సుముఖుడై తన పక్కవాడితో చెబితే వాడు వారించి, నీ ప్రాణాల మీదకి తెచ్చుకోవద్దంటాడు. మిలిటరీ సార్జెంటు వచ్చి ఏదో అడగబోతే 'చే' వాడి మీద ఉమ్మేస్తాడు.

లా-పాజ్ నుండి హెలికాప్టర్ వస్తుంది. కాల్చివేయమని ఆర్డరు వేస్తారు. మరునాడు 9 అక్టోబరు. తాళ్లు విప్పి 'చే'ను బయటికి తీసుకువస్తారు. తుపాకి గురిపెడుతున్న వాడిని చూసి, "సందేహించకు- కాల్చు" అంటాడు 'చే'. మెడ కిందగా మాత్రమే కాల్చమని ఆర్డర్లు - అలాగే తుపాకి మోగుతుంది. ఆ గ్రామ ప్రజలు తలలు వంచుకుంటారు. తమ కన్నీళ్లను టోపీలతో దాచుకుంటారు. హెలికాప్టర్‌లో మృతదేహం వెళ్లిపోవడాన్ని చూపిస్తాడు. ప్రేక్షకులకూ గుండె బరువెక్కుతుంది.

సినిమా మొత్తం-అక్కడక్కడా- కొద్ది నిమిషాలు మినహాయిస్తే అడవుల్లోనే చిత్రీకరించాడు. ఎక్కడా మనం సినిమా చూస్తున్నట్టు ఫీల్ అవ్వం. అందులో లీనమై యదార్థ అద్భుత దృశ్యాన్ని చూస్తున్నట్టుగానే అనిపిస్తుంది. దర్శకుడి ప్రతిభ అందులో కనిపిస్తుంది. 'చే' పాత్రధారి - 'టోరో' నటన - వర్ణనాతీతం.

సినిమా చాలావరకు-వాస్తవ చరిత్రకు అనుగుణంగానే ఉంటుంది. ఎక్కడా సినిమా కోసం మార్చినట్టుగానీ, వక్రీకరించినట్టుగానీ, కల్పించినట్టుగానీ అనిపించదు.

మనకు అనేక గ్రంధాల ద్వారా లభ్యమైన సమాచారం మేరకు 'చే' జీవితంలోని కొన్ని ముఖ్య ఘట్టాలు వదిలేశారు. క్యూబా విప్లవం జయప్రదం అయిన తర్వాత 1959 నుండి 1966 వరకు మంత్రిగా, విప్లవ కమిటీ సభ్యుడిగా - క్యూబా అభివృద్ధిలో ఆయన పాత్ర ఏమీ చూపించలేదు. 'చే' క్యూబన్ ప్రభుత్వ ప్రతినిధిగా అనేక దేశాలు పర్యటించాడు. అనేక ప్రసిద్ధ నాయకులను కలుసుకున్నాడు. ఉదాహరణకు -సోవియట్ రష్యాలో కృశ్చేవ్ తదితర నాయకులను, చైనాలో మావోను కలుసుకున్నాడు (నిజానికి 'చే'కు మావో అంటే మహా ఇష్టం. తన మొదటి సంతానాన్ని 'లిటిల్ మావో' అని పిలిచేవాడు). యుగోస్లేవియాలో టిటోను, ఇండియాలో నెహ్రూ, ఇందిరలను, ఈజిప్టులో నాజర్‌ను, అల్జీరియాలో 'బెన్‌బెల్లా'నూ కలుసుకున్నాడు. మంత్రిగా - జనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి - ఆంక్టాడ్ సమావేశంలో పాల్గొన్నాడు. క్యూబా ప్రతినిధిగా న్యూయార్కులో ఐరాస, జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రసంగించాడు. వీటిలో ఒక ఆఖరి సమావేశం మాత్రమే సినిమాలో కాస్త కనిపిస్తుంది. అలాగే బొలీవియాకు వెళ్లే ముందు కొద్ది మాసాలు కాంగోలో గడిపి అక్కడి పరిస్థితులు పోరాటానికి అనుకూలంగా లేవని తిరిగి వస్తాడు. ఇలాంటివన్నీ దర్శకుడు కావాలనే వదిలివేశాడు. అతని స్కీమ్‌లో 'చే'ను ఒక పోరాటయోధుడిగా చూపించడమే కావచ్చు. అన్నింటినీ చూపించాలనుకోవడం - మన అత్యాశే కావచ్చు.

సంభాషణలు- బహుశా స్పానిష్‌లో ఉండవచ్చు. కానీ చాలా స్పష్టమైన ఇంగ్లీషు సబ్‌టైటిల్స్ వల్ల ఈ సినిమాకు సార్వజనీనత దక్కింది.

20వ శతాబ్దపు - అత్యంత ఆకర్షణీయమైన - అత్యంత ప్రచారం పొందిన - ఒక అపూర్వమైన - విప్లవ పోరాటయోధుడు 'చే'.

40 ఏళ్లు నిండకుండానే ప్రపంచ విప్లవ చరిత్రలో శాశ్వత స్థానం సంపాదించుకున్న అరుదైన వ్యక్తి 'చే'. అంతర్జాతీయవాది, సామ్రాజ్యవాద వ్యతిరేకి, మానవతామూర్తి, మార్క్సిస్టు అయిన 'ఎర్నెస్ట్-చే-గువేరా' సాహసాలకు శాశ్వతత్వం కల్పించిన ఒక గొప్ప సినిమా "చే".

ఈ సినిమా సాంకేతికంగానూ గొప్ప విలువలు ప్రదర్శించింది. ★



పూల పేర్లేంటో!

పిడుగులూ... పైన ఆరు పూల పేర్లున్నాయి. అయితే వాటికి మొదటి చివరి అక్షరం లేవు. ఆరెండు అక్షరాలు రాస్తే ఒక పదం వస్తుంది. అలా అక్కడ వున్న అన్ని పూలపేర్లు రాసేయండి . తెలీకపోతే మా జవాబులు చూసేయండి.

జవాబు : Iris, tulip, daffodil, carnation, rose, hollyhock.



చుక్కలు కలిపేదాం





చేసేద్దాం

బూర తాబేలు

హాయ్ నేస్తాలూ...ఈ వారం క్రాఫ్ట్ ఏంటనుకుంటున్నారు? మీకందరికీ ఎంతో ఇష్టమైన తాబేలు తయారీ గురించ ఇలా తెల్సిందో లేదో గెంతుతున్నారేంటి? ఎప్పుడెప్పుడు చేసెయ్యాలనా? మరైతే చెప్పేసుకుందాం.

కావలసిన వస్తువులు:

బూర, న్యూస్ పేపర్, 3 నుంచి 6 అంగుళాల పొడవు, అరంగుళం వెడుల్పున్న తెల్లటి పేపర ముక్కలు, గమ్ లేదా మైదా, గట్టి అట్ట, కత్తెర, ఆక్రిలిక్ పెయింటు (లేత ఆకుపచ్చ, ముదుర ఆకుపచ్చ, ఎరుపు, తెలుపు, నలుపు రంగులు లేదా మీకిష్టమైనవి), టేపు, పెయింటు బ్రష్, పేప ప్లేట్ .

తయారుచేసే విధానం

ముందుగా బూరను ఊది చివరన గాలి పోకుండా దారంతో కట్టండి. తరువాత న్యూస్‌పేపర ముక్కలను బూరమీద గమ్‌తో గానీ మైదాతో గానీ అంటించండి. తరువాత దానిని ఒక రాత్రంత ఆరనివ్వాలి. తరువాతి రోజు మళ్లీ పేపరు ముక్కలను దానిమీద అంటించాలి అలా నాలుగైదుసార్ల చేయాలి.

తరువాత ఒక పేపరును వుండచుట్టేసి బంతిలాగా చేసుకోవాలి. దానిపైన మరో పేపరున చుట్టి దాని అంచులు ఒక దగ్గరగా తాబేలు మెడలాగా చేయాలి. దానిపై పేపరు ముక్కలన గమ్‌తో అంటించుకోవాలి. ఇది తాబేలు తలన్నమాట. ఇప్పుడు దీనిమీద స్కెచ్‌పెన్నుతో కళ్ల నోరు, ముక్కు వేసుకోవాలి. తర్వాత దానిని పూర్తిగా ఎండనివ్వాలి.

ఇప్పడు కాగితాలు అంటించిపెట్టుకున్ని బూరను సగానికి కత్తిరించుకోవాలి. తర్వాత గట్ట అట్టపై తాబేలు నాలుగు కాళ్లు, తోక ఆకారాలను గీసుకోవాలి. ఆ ఆకారం ప్రకారం వాటిని కత్తిరించుకోవాలి. ఇప్పడు వాటిని టేపు సాయంతో సగానికి కత్తిరించుకున్న తాబేలు ఆకారానికి అంటించాలి. తర్వాత ముందు భాగంలో తలను అంటించాలి. దీనిని ఒకటి లేదా రెండు రోజుల వరకు ఎండనివ్వాలి. ఇప్పడు మీకిష్టమైన రంగులతో తాబేలును అలంకరించుకోవచ్చు. ఇప్పడు దీన్ని షోకేసులో పెడితే వుంటుందీ...సూపర్‌గుంటుంది.

కోతి కబుర్లు



హాయ్ నేస్తాలూ... కోతి. కోతి అనగానే 'ఆయ్ కోతి భలేభలే' అనుకుంటున్నారు కదూ! అవును మరి కోతిని చూసినా, అది చేసే పనులు చూసినా ఎంత నవ్వొస్తుందో కదా! చెట్లపై అవి గెంతుతూ ఉంటే, వాటి పిల్లలను పొట్టకు అతికించుకుని ఒక చెట్టుమీద నుంచి మరో చెట్టుమీదకు దూకుతుంటే అలా చూస్తూ ఉండిపోతాం. ఒక పక్క అవి ఎక్కడ మనల్ని కరుస్తాయో అన్న భయం ఉన్నా అక్కడి నుంచి కదలబుద్ధి కాదు కదా! ఒక్కోసారి మనలో ఎవరైనా కొంచెం ఎక్కువగా అల్లరి చేసినా కోతి పిల్లలు, "కోతి పనులు" అని కోప్పడతుండడం కూడా వింటుంటాం కదా! మేం అలా చేయమని తప్పించుకోకండి మాకు తెలుసులే! సరే అవి ఏం తింటాయి? ఎక్కడ ఉంటాయి? వంటి విషయాలు తెలుసుకుందామా!

కోతులు, గొరిల్లాలు రెండూ వానర జాతికి చెందిన జంతువులు. కాకపోతే గొరిల్లాలు అడవిలోనే ఉంటాయి. అందుకే అవి మనకు కనిపించవు. కోతులేమో ఒక్కోసారి ఆహారం కోసం మనముండే చోట్లకు కూడా వస్తుంటాయి. గొరిల్లాలు వాటి కాళ్ల కణుపుల మీద నడుస్తాయి. అందుకే వాటి శరీరం బరువు చేతుల మీద పడుకుండా ఉంటుంది. కోతులు, గొరిల్లాలు చాలా ఐకమత్యంగా ఉంటాయి తెలుసా! అవి ఎక్కడి వెళ్లినా గుంపులు గుంపులుగా వెళ్తాయి మరి. మన కన్నా అవే నయం అనిపిస్తుంది కదా! అవి ఎంచక్కా చెట్లపైన ఉయ్యాల ఊగుతాయి. ఒక చెట్టుమీద నుంచి మరో చెట్టు మీదకు దూకుతుంటాయి. ఒక కోతి ఏం చేస్తే మిగతావి అవే చేస్తాయి. అందుకే మనం ఎవరైనా చేసిన దాన్నే చేస్తే కోతిలాగా చేయకు. ఏదైనా కొత్తగా చెయ్యి అంటారు. వాటిని అనవసరంగా కెలకకూడదు. వాటికి సహనం తుక్కువ. మీద పడి కరిచేస్తాయి. అన్నీ తెలిసిన మనమే సహనంగా ఉండం. పాపం అవి జంతువులు వాటికేం తెలుసు. మనుషుల కంటే అవి చాలా తెలివిగలవి. వాటిని నెమ్మదిగా దువ్వాలి. ఎలా పడితే అలా వాటి శరీరంమీద రుద్దితే రక్కేస్తాయి. వాటిని రెచ్చగొడితే చాలు వీరంగం వేసేస్తాయి. ఒక దానిని ఏమైనా అంటే పెద్ద గుంపును తీసుకొస్తాయి తెలుసా? కొన్ని కోతులు చాలా ప్రమాదకరమైనవి. అవి ఒక్కోటి 45 కేజీల వరకు కూడా ఉంటాయి. వాటి తోక మూడు అడుగుల వరకూ ఉంటుంది. ఇవి ఏం తింటాయో తెలుసా? పండ్లు, ఆకులు, గడ్డి, గుడ్లు, పురుగులు, సాలెపురుగులు. ఇవి తిని హాయిగా బతికేస్తాయి. ఇవి ఎటువంటి వాతావరణంలోనైనా జీవించగలవు. చెట్లపైనా, పర్వతాలపైనా, గడ్డి భూములలోనూ, అడవులలోనూ ఉంటాయి. జంతువుల మాంసాన్ని తినే ఒకరకమైన పక్షులు, గద్దలు కోతులకు శత్రువులు.

కనిపెడదాం

నేస్తాలూ... కింద నాలుగు రకాల జంతువులు వున్నాయి.
వాటి మధ్యలో గుడ్డు కూడా వుంది.
అయితే ఆ గుడ్డు ఏ జంతువుకు సంబంధించినదో కనుక్కోండి.





బొమ్మ గీసేద్దాం

నేస్తాలూ... పైన రెండు కుక్క పిల్ల బొమ్మలు సగం సగం గీసి వున్నాయిగా. మీరు వాటిని పూరించాలి. ఎలాగంటే మొదటిదాన్ని చూసి రెండోది, రెండోదాన్ని చూసి మొదటిది నింపాలి. అంతే!

సంతకం

ఇందిరా గాంధీ



పొడుపు కథలు

1 ఒకే దిక్కున వస్తాడు, ఒకే దిక్కున పోతాడు, తీక్షణంగా చూస్తాడు.

2. ఒకమాను - మానుకు పన్నెండు కొమ్మలు, కొమ్మకు ముప్పయి ఆకులు,

3. ఆరు నెలల పంట ఒకటి, సంవత్సరం పంట ఒకటి, మూడు నెలల పంట ఒకటి. ఒక్కరోజు పంట ఒకటి, మూడూ చేరి ఒకటే కల్లంలో ఒకే సారి ఉడకాలి.

జవాబులు :1. సూర్యుడు , 2. సంవత్సరం, నెలలు, రోజులు . 3. తమలపాకు, వక్క , సున్నం (తాంబూలం).



అచంచలం శ్రీశైలం

శ్రీగిరి లోయల
సాగే జాడల
విద్యుల్లతలు వేయి
వికసింపచేసేవు

కృష్ణానదిపై కవి కట్టిన ఈపాట శ్రీశైలం జలవిద్యుత్తు ప్రాజెక్టు ప్రాభవాన్ని కళ్లకు కడుతుంది. ప్రకృతి సౌందర్యం, భక్తి విశ్వాసాలు, మానవనిర్మాణ కౌశలం అన్నీ ఒక్కచోట కలబోసుకున్న అత్యద్భుత ప్రదేశం శ్రీశైలం. పాతాళగంగగా పేరొందిన కృష్ణవేణి ఏకకాలంలో విద్యుత్తు కాంతులను విస్తార క్షేత్రాలకు జల వనరులను సమకూర్చడం ఇక్కడ ప్రత్యేకత. శ్రీశైలం మల్లన్నను ఎంత భక్తితో కొలుస్తారో అంతే ఆసక్తితో పాతాళగంగను చూసి పరవసిస్తారు పర్యాటకులు. అత్యద్భుతమైన ప్రకృతి సౌందర్యం కన్నా ఆధునిక మానవ నిర్మిత కట్టడం తనకు ఎక్కువ ఉత్తేజం కలిగిస్తుందంటాడు మాగ్జిం గోర్కీ ఈ రెండూ ఏకకాలంలో చూడాలంటే శ్రీశైలం వెళ్లాల్సిందే. ఇన్ని ప్రత్యేకతలు, ప్రకృతి రమణీయతలు కలబోసుకున్న ప్రదేశం ప్రళయాంతక సన్నివేశానికి కేంద్రబిందువు కావడంలో ప్రకృతి వైపరీత్యమూ ప్రభుత్వాధినేతల వైఖరి ప్రతిబింబితమౌతాయి. రెండు మాసాల కిందట మనందర్నీ రెప్పవేయకుండా చేసిన భీతావహ సన్నివేశం మర్చిపోరానిది. దాన్నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో తెలియాలంటే ముందు శ్రీశైలాన్ని దర్శించాలి.

శ్రీశైలం ప్రాజెక్టు మహాశక్తిమంతమైనదని అక్టోబరులో వచ్చిన భారీ వరదల సందర్భంగా రుజువైంది. ఈ ప్రాజెక్టు ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. 1963వ సంవత్సరంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీని నిర్మాణం సుదీర్ఘంగా సాగింది. డ్యామును 1981లో అప్పటి పాలకులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు వ్యవసాయానికే కాకుండా రాష్ట్రానికి జల విద్యుత్ ఉత్పాదన చేయడంలో తలమానికంగా నిలిచింది. ప్రాజెక్టు నిర్మాణం వల్ల మహబూబ్‌నగర్, కర్నూలు ఇతర ప్రాంతాల ప్రజలు ఎందరికో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయి. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో విస్తారమైన వర్షాలు కురిస్తే శ్రీశైలం రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. క్రస్టు గేట్లు తెరిచినప్పుడు కృష్ణానది అందాలు చూడడానికి రెండు కళ్లూ చాలవు. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు విహారయాత్రలకు శ్రీశైలానికి వస్తుంటారు. ఎగసిపడే కృష్ణమ్మ కెరటాలను చూసేందుకు వేల మైళ్ల దూరం నుంచి వచ్చే యాత్రికులతో ఈ ప్రాంతం నిండిపోవడం ప్రతిసారీ జరుగుతుంటుంది. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో నీలం సంజీవరెడ్డి సాగర్ డ్యాంను నిర్మించారు. కర్నూలు, మహబూబ్‌నగర్ సరిహద్దు పర్వతాలను కలిపి కృష్ణానదిపై నిర్మించిన ఈ డ్యాం వల్ల లక్షలాది ఎకరాల పంటపొలాలకు సాగు నీరు అందుతుంది. కృష్ణానది పరీవాహక ప్రాంతాల పరిధిలో ఉన్న గ్రామాలు, పట్టణాల ప్రజల దాహార్తి ఈ నీటితోనే తీరుతోంది.

నిర్మాణ చరిత్ర

శ్రీశైలం ప్రాజెక్టును 19 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో 13 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉండేలా డిజైన్ చేశారు. నిర్మాణ సామాగ్రి నాణ్యతలో ఏ మాత్రం తేడా వచ్చినా వెంటనే తిప్పి పంపేవాళ్లు. ఇందుకు కారణం నీతి నిజాయితీ గల పాలకులు, అధికారులు. నిర్మాణం పూర్తిగా ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలోనే జరిగింది. చరిత్రలో ఎన్నడూ లేనంతగా అక్టోబర్‌లో 23 నుంచి 25 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. అయినా ప్రాజెక్టు తట్టుకొని నిలబడిందంటే నిర్మాణ సమయంలో తీసుకొన్న జాగ్రత్తలే కారణం. దీని నిర్మాణానికి ముందు వందేళ్ల సమాచారాన్ని అధ్యయనం చేసి ఎలాంటి పరిస్థితినైనా తట్టుకొనేలా డిజైన్ రూపొందించారు. ఫౌండేషన్ ట్రీట్‌మెంట్ పక్కాగా చేయించారు. నిర్మాణ సమయంలో జియాలజిస్టులు నిత్యం పరిశీలించేవారు.

డ్యాం నిర్మాణం పూర్తయ్యాక కూడా భద్రత గురించి నిత్యం అధ్యయనాలు చేయించేవాళ్లు. క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి అనుభవజ్ఞులైన సిబ్బంది ఉండేవారు. నిర్మాణ సమయంలో ప్రాజెక్టు వర్కింగ్ కమిటీ ఉండేది. ఇది మూణ్నెల్లకోసారి నిర్మాణ పనులను సమీక్షించి పొరపాట్లు జరిగితే సవరించేది. ప్రతి వర్షాకాలం ముందు.. తర్వాత డ్యాం భద్రత, గేట్ల నిర్వహణపై చెక్‌లిస్టు తు.చ తప్పకుండా అమలు చేసేవాళ్లు. గతంలో ఈ చెక్ లిస్టు అమలు కేంద్ర జలసంఘం సమీక్షించేది. తర్వాత సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ చూసుకుంటుంది. గేట్ల నిర్వహణపై కొంత మందికి ముందుగా శిక్షణ ఇవ్వాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇంజనీర్ల నిర్వహణలో రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్ల జోక్యం మంచిది కాదని ఇటీవల వరదల సందర్భంగా రుజువైంది. శ్రీశైలంలో నీరు 884 అడుగులు చేరిన తర్వాత ప్రతి అడుగుకు ఆరు టిఎంసీల నీరు చేరుతుంది. 887 అడుగులు దాటిన తర్వాత ప్రాజెక్టుపై నియంత్రణ ఉండదు. 898 అడుగుల స్థాయిలో నీరు ప్రవహించింది. ఇంత వరద వచ్చినా ప్రాజెక్టుకు చిన్నపాటి డ్యామేజీ తప్ప చెక్కు చెదరలేదంటే శ్రీశైలం డ్యాం నిజంగా శక్తి మంతమైనదనే చెప్పాలి. మరి దీని గురించి పూర్తి వివరాలు తెలుసుకుందామా......

డ్యాం కట్ట పొడవు 512 మీటర్లు కాగా ఎత్తు 275.54 మీటర్లు. 308 టిఎంసిల నీటిని నిల్వ ఉంచి 885 అడుగుల మేరకు నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఈ ప్రాజెక్టుకు ఉంది. దాదాపు 524కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ డ్యాముకు 12 రెడియల్ క్రస్టు గేట్లు ఉన్నాయి. 60x55 అడుగుల పొడవు, వెడల్పు గల ఈ క్రస్టు గేట్ల ద్వారా రిజర్వాయర్ నిండిన తర్వాత దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తారు. 13 లక్షలా 20వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగల సామర్థ్యం గల గేట్లు ఉన్నాయి. 12x30 అడుగులు గల రెండు రివర్స్ స్లూయిస్ గేట్ల ద్వారా 10 లక్షలా 60 వేల 830 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగల సామర్థ్యం కలిగి ఉన్నాయి.

1670 మెగావాట్ల సామర్థ్యం గల కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలు ఈ డ్యాం నీటితోనే పని చేస్తున్నాయి. శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేసే 7 జనరేటర్లు ఉన్నాయి. ఒక్కొక్కటి 110 మెగావాట్ల సామర్థ్యంతో పని చేస్తాయి. అలాగే నూతనంగా నిర్మించిన ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో 6 జనరేటర్లు ఉన్నాయి. ఇవి ఒక్కొక్కటి 150 మెగావాట్ల సామర్థ్యంతో పని చేస్తాయి.

జాతికి అంకితం

శ్రీశైలం కుడి పవర్ ప్రాజెక్టును 1982, అక్టోబరు 29న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఇందులోని ఒకటో యూనిట్‌ను 30-08-1982న, రెండో యూనిట్‌ను 14-12-1982న, మూడో యూనిట్‌ను 19-11-1983న, నాలుగో యూనిట్‌ను 27-08-1984న, ఐదో యూనిట్‌ను 31-03-1986న, ఆరో యూనిట్‌ను 30-10-1986న, ఏడో యూనిట్‌ను 15-03-1987న జాతికి అంకితం చేశారు. డ్యాంలోని నీటిని కుడిగట్టు ప్రాజెక్టుకు తీసుకురావడానికి 50 అడుగుల వ్యాసార్థంతో, 2428 మీటర్ల పొడవున కాలువ నిర్మాణం జరిగింది. డ్యాం ఇన్‌ఫ్లో ఎక్కువ అయితే సామర్థ్యానికి మించి కూడా ఇక్కడ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ కోవలోనే 2004, ఆగస్టు 18న అయిదు యూనిట్ల ద్వారా 586 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సామర్థ్యాన్ని రుజువు చేసుకున్నారు. ఈ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అనంతరం ఆ నీటిని సాగర్‌కు పంపుతారు. ప్రస్తుతం ఐదుయూనిట్ల జనరేషన్ ద్వారా 65వేల క్యూసెక్కుల నీరు సాగర్‌కు చేరుతుంది. శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటి నిల్వ పెరిగితే కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలోని ఏడు యూనిట్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తే 770 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అన్ని యూనిట్ల ద్వారా 36,400 క్యూసెక్కుల నీరు బయటకు వెళుతుంది.

గత ప్రమాదాలు కారణాలు

1998 లో వచ్చిన వరదలకు ఒకసారి కుడి విద్యుత్ ప్లాంటు నీట మునిగింది. అప్పుడు ఎనిమిది లక్షల క్యూసెక్కుల వరద మాత్రమే వచ్చింది. జనరేటర్లు, టర్బయిన్లు ఇతర పరికరాలు కొంతమాత్రమే దెబ్బతిన్నాయి. అప్పట్లో మూడు నెలల్లోపు రిపేరు చేసి ఉత్పత్తిని ప్రారంభించారు. 2009 అక్టోబర్‌లో వచ్చిన వరదల సందర్భంగా 23 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. దీంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు నీట మునిగాయి. ఈసారి నష్టం భారీ ఎత్తున జరిగింది. 45 రోజుల్లో ఎడమ విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తిని ప్రారంభించారు. కుడి విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి డిసెంబర్ ఆఖరుకు గాని ప్రారంభమయ్యే పరిస్థితి కనబడడం లేదు.

ఇందుకు ప్రధాన కారణాలను పరిశీలిస్తే 1998 లో వచ్చిన వరదలకు రక్షణ గోడ నిర్మించాలని నిపుణుల కమిటీ సూచించింది. రక్షణ గోడ నిర్మించినా అంతకు మించి వరద వచ్చి ముంచెత్తింది. డ్యాం నిర్వహణకు కనీసం 30 మంది సిబ్బంది అవసరమవుతుంది. ప్రస్తుతం 12 మంది మాత్రమే ఉన్నారు. అందులోను స్కిల్డ్ సిబ్బంది కేవలం ముగ్గురు నలుగురే ఉన్నారు. మిగతా వారికి సరయిన శిక్షణ లేదు. అనుభవజ్ఞులైన సిబ్బందిని సరిపడా నియమించుకోవాల్సి ఉంది. ఉన్నతస్థాయి సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేరు. డిఇలు ఒక్కో డివిజన్‌కు ఐదుగురు ఉండాలి. రెగ్యులర్‌గా ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉంటున్నారు. ప్రాజెక్టువద్ద ఉండే డిఇలను స్థిరంగా ఉంచే పరిస్థితి లేదు. డ్యాంనీటి నిలువ, గేట్లు ఎత్తడం విషయంలో రాజకీయ జోక్యం ఉండటం వల్ల కూడా ప్రమాదాలకు దారి తీసుంది.

శ్రీశైలం పవర్ ప్రాజెక్టు



ప్రశంసనీయమైన పవర్‌హౌస్

ఎడమవైపుగల పవర్‌ప్రాజెక్టు దేశంలోనే సాంకేతిక పరిజ్ఞానంలో ప్రశంసలు అందుకుంటుంది. మొత్తం 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈపవర్‌హౌస్‌కు వినియోగించిన నీటిని ... నాగార్జున సాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టానికి లోబడి... తిరిగి శ్రీశైలం రిజర్వాయర్‌లోకి తోడి పోసేలా రూపొందించడం ఆసియా ఖండంలోనే చెప్పుకోదగ్గ గొప్ప విశేషమని నిపుణులు అంటున్నారు. ఆ విధంగా విద్యుత్ ఉత్పత్తికి వాడిన నీటిని తిరిగి విద్యుత్ ఉత్పత్తికి వాడడానికి వీలవుతున్నది.

పవర్ హౌస్‌లోకి నీళ్లు

రాష్ట్రానికి వెలుగు దివ్వె అయిన శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రం అక్టోబర్ 2న వచ్చిన జలప్రళయానికి డ్యాం 12 గేట్లు 50 అడుగులు ఎత్తడంతో పూర్తిగా నీటమునిగి కళ చెదిరింది. శ్రీశైలం ప్రాజెక్టునుండి స్థాయికి మించి నీటి విడుదల వల్ల కుడిగట్టు జలమయమైంది. గతంలో ఇలాంటి వరదలు వచ్చినప్పుడు నిపుణుల కమిటీ సూచన ప్రకారం నదికి విద్యుత్ కేంద్రానికి మధ్య రక్షణ గోడ నిర్మించారు. అయినా ప్రస్తుత వరద ధాటికి పరిస్థితి మొదటి కొచ్చింది. ఎడమగట్టు మాత్రం నిపుణుల సరయిన నిర్ణయంతో భారీ ముప్పు నుండి బయటపడింది. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి మట్టం 885 అడుగులు. నిల్వ సామర్థ్యం 263.634 టిఎంసిలు. కుడి ఎడమ గట్ల విద్యుత్తు కేంద్రంలో మొత్తం 13 యూనిట్ల ద్వారా 1670 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే కేంద్రాలకు రక్షణ కరువైంది. విపత్తులు వచ్చినప్పుడు భారీ నష్టం తప్పడం లేదు. ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుండి వరదల అనంతరం ఉత్పత్తి నవంబర్ 14 న ప్రారంభమైంది. కుడి గట్టు విద్యుత్ కేంద్రం మరమ్మతులు నడుస్తున్నాయి.

నిధుల లేమి

శ్రీశైలం డ్యాం నిర్వహణ నిధుల కోసం ఏటా ప్రతిపాదనలు పంపుతున్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లో 89లక్షల రూపాయల మంజూరయ్యాయి. దీంతో పాటు ప్రత్యేక బడ్జెట్ కింద ఆరు కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులను ప్రాజెక్టు కాలనీ సంక్షేమానికి, కార్యాలయాల మరమ్మతులకు, విద్యుత్ ఛార్జీలకు వెచ్చిస్తున్నారు. డ్యాం మొదటి గేటు తెరవడానికి నానా తంటాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని గంటల తరువాత గాని గేటు తెరుచుకోలేదు. ఓ ప్రధాన ప్రాజెక్టు పరిస్థితే ఇలా ఉంటే మిగతా వాటి గురించి చెప్పేదేముంది? దీనినుండి గుణపాఠాలు నేర్చుకోకపోతే భవిషత్తులో ఇలాంటి విపత్తులువస్తే ఎదుర్కోవడం కష్టమవుతుంది.

బ్యాక్ వాటర్

శ్రీశైలం ప్రాజెక్టు రూపకల్పన దశలోనే భవిషత్తు ప్రమాదాలను ఊహించి ప్రణాళిక రచించారు. డ్యాంకు 19 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం చేరితే నీటి మట్టం 885 అడుగుల నుంచి 892 అడుగులకు పెరుగుతుందని నిర్ధారణకు వచ్చారు. నదిలో పెరిగే నీటి మట్టం ప్రభావం వల్ల బ్యాక్ వాటర్ కర్నూలు పట్టణంలో ఎంత ఎత్తుకు చేరుతుందో లెక్కకట్టారు. అన్నింటినీ పరిశీలించి పూణే హైడ్రాలిక్ పరిశోధనా కేంద్రంలో విశ్లేషించారు. అందుకనుగుణంగా కర్నూలు నగరం మునిగిపోకుండా కరకట్టలు నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అయ్యే ఖర్చును కూడా లెక్కించారు. కాని కరకట్టలు మాత్రం నిర్మించలేదు. కరకట్టలు నిర్మించి ఉంటే కర్నూలు నగరం నీట మునిగేది కాదు. 2007 వరదలు వచ్చినప్పుడు కూడా అందుకు కావాల్సిన వ్యయ అంచనాలు వేశారు. పనులు మాత్రం మొదలు కాలేదు. వరదలను నివారించగల చర్యలపై ఇప్పటికైనా ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది.

- పానుగంటి చంద్రయ్య,
స్నేహ డెస్క్

శ్రీభ్రమరాంబ మల్లికార్జున దేవాలయం

కృష్ణానది ఒడ్డున కుడి వైపున సముద్రమట్టానికి 476 మీటర్ల ఎత్తున శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం ఉంది. శ్రీశైల మల్లన్నగా కూడా పిలుస్తారు. దేశంలో 12 జ్యోతిర్లింగాల్లో రెండోదిగా ప్రతీతి. 18 శక్తి పీఠాల్లో భ్రమరాంబ శక్తిపీఠం ఒకటి. ఇక్కడికి ప్రతిరోజూ ఐదు నుండి పది వేల మంది యాత్రికులు వస్తుంటారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు, పల్లవులు, విష్ణు కుండినులు, కందబులు, తెలుగు చోళులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, చాళిక్య చోళులు, కాకతీయులు, కొండవీటి రాజులు, శివాజీ, నవాబులు, పుష్పగిరి పీఠం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానాన్ని అభివృద్ధి చేశారని చరిత్ర చెబుతోంది.

మల్లికార్జున స్వామి ఆలయంలో ముఖ్యమైనవి

ఆలయ ప్రాకారం, గోపురాలు, ప్రధాన ఆలయం, మల్లికార్జున స్వామి, శనగల బసవన్న, సప్తమాతృకలు, మనోహర గుండం, బ్రహ్మగుండం, విష్ణుగుండం, నవబ్రహ్మాలయాలు, హేమారెడ్డి మల్లమ్మ, అక్క మహాదేవి, ఉమామహేశ్వరుడు, అద్దాల మండపం, అర్ధనారీశ్వరుడు, పాండవ ప్రతిష్టలింగాలు, వీరభద్రస్వామి, మల్లికా గుండం, బలిపీఠం, వృద్ధ మల్లికార్జునుడు, రామప్రతిష్ట సహస్రలింగం, త్రిఫల వృక్షం, సీతాప్రతిష్టం, సహస్రలింగం సమాధి.

భ్రమరాంబ ఆలయంలో ముఖ్యమైనవి

భ్రమరాంబికాదేవి, లోపముద్ర, శిల్ప మండపం, రుధిర గుండం, యాగశాల, నిత్య కళ్యాణ మండపం, అన్నపూర్ణ మందిరం ముఖ్యమైనవి,

ఆలయం బయట చూడాల్సినవి

శంకరమఠం, ఆరామ వీరేశ్వరాలయం, గంగాధర మండపం, శృంగేరి శారదా మఠం, నందుల మఠం, మల్లమ్మ కన్నీరు, గిరిజా శంకరుడు, వరాహతీర్థం, పశుపతి నాథలింగం, గోగర్భం, బయలు వీరభద్రుడు, గంగాభవాని స్నానఘట్టాలు, శివాజీ స్ఫూర్తికేంద్రం, చంద్రగుండం, అంకాలమ్మగుడి, ప్రసన్న ఆంజనేయస్వామి, పాతాళేశ్వరుడు, విఠలేశ్వరాలయం, పాతాళగంగ స్నానఘట్టాలు, సిద్ధిరామప్పకొలను, సాక్షిగణపతి, హటకేశ్వరం, పాలదారపంచదార, శిఖరేశ్వరం, భీముని కొలను, నాగలూటి వీరభద్రుడు, అక్కమహాదేవి గుహలు, ఇష్టకామేశ్వరి, కదలీవనం, దత్తాత్రేయ పాదుకలు, చెంచులక్ష్మి మ్యూజియం చూడదగినవిగా ఉన్నాయి. హైదరాబాద్‌నుండి వచ్చే దారిలో మన్ననూరులో చెంచులక్ష్మి రెస్టారెంటు, మల్లెల తీర్థం, పరహాబాద్ వ్యూపాయింట్ తదితరాలున్నాయి.



చూద్దామా



కుశీనగర్ విశేషాలు

ఈ పేరు వినగానే మనస్సులో ఏదో కదలిక. సుదీర్ఘకాలం తూర్పుదేశాలన్నీ ప్రజ్వలితం చేసిన జ్ఞానవాహినికి మూల పురుషుడు, బుద్ధుడు దేహ పరిత్యాగం చేసిన చోటు. ఇక్కడ తిరిగినంతసేపూ మనస్సంతా బరువెక్కి, ఆలోచనలన్నీ 2500 సం॥ కాలగర్భంలోకి చూడాలని తపిస్తాయి. బుద్ధుడు తన 80 సంవ్సరాల సుదీర్ఘ జీవయాత్రలో దేశం నలుమూలలా సంచరించాడు. ఒక ఆధ్యాత్మిక ప్రభంజనాన్ని సృష్టించాడు. చివరి రోజులలో ఆనాటి కోసల రాజధాని శ్రావస్తిలో (ఇది గోండా దగ్గరున్నది) పర్యటించి, సంశయాత్ములలో పరివర్తన కలిగించి, అక్కడ నుంచి వైశాలి నగరం చేరాడు. తన ప్రవచనం పూర్తిచేసి, కుశీనగర్ చేరి అక్కడ దేహ పరిత్యాగం చేశాడంటారు. తన అనుచరులకు ఇంతకు ముందే వారు దర్శింపవలసిన నాలుగు స్థానాలనూ ఆయన నిర్దేశించాడు. అవి లుంబిని (బుద్ధుని జన్మస్థానం), బుద్ధగయ (ఆయన జ్ఞానాన్ని సముపార్జించి చోటు), సారనాథ్ (వారి మొదటి ప్రవచనం జరిగిన చోటు), కుశీనగర్ (బుద్ధుని మహాపరి నిర్వాణం జరిగిన చోటు).

కుశీనగర్ గోరఖ్‌పూర్‌కు 51 కి॥మీ॥ దూరంలో దేవరియా జిల్లాలో వుంది. ఇక్కడ ప్రస్తుతమున్న జానపథం కశియా. కశియా నుంచి 2/3 కి॥మీ దూరంలో కుశీనగర్ శిథిలాలున్నాయి.

శివాలయం

ఇక్కడ గండకి నదిని దాటి ఒకనాటి కుశీనగర్ ప్రవేశింపగానే ముందు మనకు దర్శనమిచ్చేవి బిర్లాలు నిర్మించిన అందాలు చిమ్మే శివాలయం. దీనికెదురు చైనా వాస్తు రీతిలో నిర్మించిన సన్యాసినుల ఆరామం. దీనికి పక్కనే బర్మావారు నిర్మించిన బుద్ధ మందిరం వుంది. ఇవి దాటి ముందుకు వెళితే అక్కడ బుద్ధుని మహాపరి నిర్వాణం జరిగిన చోటు. దీనికెదురుగా అధునాతనంగా నిర్మించిన టూరిస్టు లాడ్జి వుంది. వీటి తరువాత కుశీనగర్ మ్యూజియం, దీని కెదురుగా చిన్న బుద్ధ మందిరం వున్నాయి. ఇక్కడ నుంచి 3 కి॥మీ ముందుకు వెళితే అక్కడ బుద్ధుడికి దహన క్రియలు జరిగిన ప్రదేశముంది.

ఇక్కడ శిథిలాలను పరిశీలిస్తే ఒకనాడు ఇక్కడ అతి పెద్ద ఆలయం, ఎన్నెన్నో ఆరామాలతో నిండిన మహాక్షేత్రంగా వైభవంతో విలసిల్లిందని, విదితమౌతుంది. ఈ మహోద్యమం ఎన్ని కాంతులు వెదజల్లిందో! దీని స్పర్శతో పునీతమైన ప్రదేశాలు దేశమంతటా పరచుకుని, ఈనాటికీ దర్శనమిస్తాయి. ఆయనను సేవిస్తూ ఆనాడిక్కడ ఎన్ని ఆరామాలు! ఎందరు భిక్షువులు! ఎందరు భక్తజనం! గంటానాదాలూ, ప్రార్థనలూ, పరిక్రమణలూ! ఆ సంరంభమంతా ఇప్పుడేదీ! ఎంత నిర్మానుష్యంగా వున్నదీ పుణ్యభూమి! ఈ కాలమనేది, ఎన్ని విచిత్రగతులు ప్రదర్శిస్తుంది!

బుద్ధుడు పాంచభౌతిక దేహాన్ని వదలిన స్థలంలో పెద్ద స్థూపం ఈనాటికీ నిలచివుంది. ఒకప్పుడు నిర్వాణ మందిరం దీనికెదురుగా వుండేదట. ఈ శిథిలాలలో అతి పెద్ద బుద్ధ విగ్రహం మూడు ముక్కలుగా లభిస్తే, దానిని పునర్నిర్మించి ఆ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఇక్కడ పురాతత్వ శాఖవారి సూచిక ఇలా వుంది.

" ఇక్కడున్న బుద్ధ విగ్రహం ఒక అత్యద్భుత దృశ్యం. చేతిమీద తలవాల్చి విశ్రమించిన రీతిలో 21 అ॥ పొడువున్న ఏకశిలా విగ్రహం. ఆయన చివరిక్షణంలో విశ్రమించిన తీరు, ముఖంలో ప్రశాంతత, గంభీరత గోచరిస్తాయి. ఆ మహనీయుని సుదీర్ఘప్రస్థానం, ఈ ప్రదేశంలో ముగిసింది. వారి దేహానికి ఇక్కడకు 2/3 కి॥మీ దూరంలో ఉన్న హిరణ్వతి (దీని పూర్వనామం హిరణ్యవతి) నదీతీరాన దహన క్రియలు నిర్వర్తించారు. ఇది కొంత శిథిలమైనా ఆ పవిత్ర భూమిని చిరస్మరణీయం చేస్తూ, ఇన్ని వేల సంవత్సరాలుగా ఇలా నిలచి వుంది. దీన్ని "రాంభర్" స్థూపమంటారు" ఇక్కడ పురాతత్వశాఖవారి సూచిక ఇలా వుంది.

మ్యూజియం

నాలుగు గదులున్న పాతబడిన కట్టడంలో, ఈ శిథిలాలలో లభ్యమైన శిల్పాలు, తదితర వస్తువులు అమర్చారు. ఇక్కడ స్త్రీ, పురుష విగ్రహాలు అత్యంత సౌందర్య సంపదతో, అజంతా చిత్రాలను పోలి మనోహరంగా వుంటాయి. ఇక్కడ బుద్ధుని విగ్రహాలలో ఒక తల మాత్రం దొరికింది. ఇది ఎంత అందంగా వుందని! అద్భుతమైన సాముద్రిక లక్షణాలు, ప్రశాంత గంభీర వదనంలోనున్న ఈ శిల్పరీతి కుషానుల కాలం నాటిదని చెబుతారు. తరువాతి గదుల్లో ఎర్రమట్టితో కాల్చిన ముద్రలు వేసిన ఆనాటి మట్టినాణేలు విస్తారంగా వున్నాయి. వీటిని గురించి చదవటమేగాని చూడటమిదే ప్రథమం. ఈనాటికీ చెక్కుచెదరని ముద్రలు చూసి ఆశ్చర్యం, ఆనందం ఒకేసారి కలుగుతాయి. ఇన్ని వేల సంవత్సరాల భూగర్భంలో దాగి వుండి, తవ్వకాలలలో సహితం చెక్కుచెదరకుండా బయటపడటం ఒక అద్భుతమే. వీటిని నిశితంగా పరిశీలిస్తే మరిన్ని చారిత్రక విషయాలు వెలుగుచూడవచ్చు.

ఇక్కడ తిరుగుతున్నంతసేపు మరో ప్రపంచంలో విహరిస్తాం. అనంతమైన ఈ కాలగతిలో ఎన్నెన్ని అద్భుతాలు, ఎందరు మహాపురుషులు, తమ సర్వస్వాన్నీ త్యజించి మానవాళి సుఖశాంతుల కొరకు అన్వేషణ సాగించారు! ఎంతటి శ్రమకోర్చారు. ఎంతటి సుదీర్ఘ కాలం సంఘర్షణకులోనై ఫలితం సాధించారు! ఎన్ని మహోద్యమాలు ఉవ్వెత్తున లేచాయి. ఎన్ని జీవన విధానాలు రూపుదిద్దుకున్నాయి. ఏదో ఉద్విజ్ఞత. తన కుడిచేయి మడచి దానిపై తలవాల్చిన ఆ మహావిగ్రహం నన్నిప్పటికీ వెంటాడుతూనే వుంటుంది. ఈ మహాపరి నిర్వాణం 544 బి.సిలో జరిగిందని బోద్ధంలో తెరవాడ శాఖవారు అభిప్రాయపడగా, 1956 నాటికి 2500 సం॥ గడచాయని అన్ని శాఖలవారూ అంగీకరిస్తారు. ఇవి రెండూ కొద్దితేడాతో ఒకటే. అది వైశాఖ పౌర్ణిమ. బౌద్ధులకు పవిత్రమైన రోజు.

★





కొన్నాళ్ల తరువాత ఓరోజు అర్ధంతరంగా రామానుజం బాబయ్య మా ఇంట్లో ప్రత్యక్షమయ్యాడు. నేనాశ్చర్యపోయాను. వచ్చినందుకు సంతోషమూ వేసింది. మేముండేది చిన్న గది. ఆ రాత్రి ఉండి మరునాడు వెళ్లిపోయాడు. ఆ తరువాత మరో ఐదేళ్లకు ఆయన మధురైలో కమ్యూనిస్టు పార్టీ సభలకు వచ్చి స్వగ్రామం ఆరుగొలను తిరిగి వెళ్తూ మద్రాసులో రైలు మిస్సయ్యాడు. ఆ రోజు మా ఇంటికొచ్చాడు. ఆయన వెళ్లిపోయిన దగ్గర్నుంచి సిఐడిలు నా వెంట పడ్డారు. మీదేవూరనీ, ప్రసాదరావు మీకు ఎలాంటి బంధువనీ, ఆయనింటిపేరూ, మీ ఇంటి పేరూ ఒకటే కదా! అనీ ప్రశ్నల మీద ప్రశ్నలు వేయడం ప్రారంభించారు.

నాకు ఇంగ్లీషు నేర్పింది రామానుజం బాబయ్యే!

- నండూరి రామమోహనరావు

'బాల్యంలో నాకు ఆయన పేరు ప్రసాదరావు అని తెలియదు. ఇంట్లో వాళ్లు, ఊళ్లో వాళ్లు అందరూ ఆయన్ను 'రామానుజం' అని పిలిచేవారు. తర్వాతెప్పుడో తెలిసింది. ఆయన పేరు ప్రసాదరావని. *1936-37* కాలంలో తెలంగాణాలోని మునగాల పరగణాలో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నందుకు బ్రిటీష్ ప్రభుత్వం ఆయనపై 'ఇంటర్నమెంట్' జారీ చేసింది. ఒక ఏడాదిపాటు ఆయన సొంత ఊరి నుంచి ఎటూ వెళ్లడానికి వీల్లేదు. ఆయన ఎక్కడికయినా వెళ్లాలంటే వెంట పోలీసులుంటారు. ఏడాదిపాటు ఖాళీగా ఉన్నాడు. ఆయనకేమీ తోచేదికాదు. నాకప్పుడు పదేళ్లు. నేనాయన్ను 'రామానుజం బాబయ్యా' అని పిలిచేవాణ్ణి. నాకంటే సుమారు పదిహేనేళ్లు పెద్ద. ఆయన *1912*లోనూ, నేను *1926*లోనూ జన్మించాం. ఆయన మా చినతాత గారబ్బాయి. అంటే మా తాతగారూ, వారి నాన్నగారూ స్వయానా అన్నదమ్ములు. వారింటి పక్కనే మా ఇల్లు. దీంతో ఆ ఏడాది నాకు ఆంగ్ల పాఠాలు నేర్పాడు. చదువూ వారింట్లోనే. నన్ను నూజివీడు రాజావారి హైస్కూలులో చేర్పిందీ ఆయనే. ఆయన ఎప్పుడూ ముభావంగా ఉండేవాడు. పెద్దగా ఎవరితోనూ మాట్లాడేవాడు కాదు. ఇదీ బాల్యంలో ఆయనతో నాకున్న పరిచయం" ఇవీ ప్రసిద్ధ పత్రికా సంపాదకులు నండూరి రామమోహనరావు... సిపిఎం అగ్రనేత కీర్తిశేషులు నండూరి ప్రసాదరావు(ఎన్.పి.ఆర్)తో పంచుకున్న బాల్య జ్ఞాపకాలు.

అజ్ఞాతంలో ఉన్న రామానుజం బాబయ్యను అరెస్టు చేయడానికి పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తుండేవారు. ఆయన దొరక్కుండా తప్పించుకుంటూ ఉండేవాడు. ఎప్పుడైనా స్వగ్రామానికి రాకుండా పోతాడా అని అప్పుడప్పుడూ పోలీసులు 'ఆరుగొలను' వచ్చి వారింటిని తనిఖీ చేస్తుండేవారు. ఓసారి కుమారుడు ఎక్కడున్నాడో చెప్పమంటూ తండ్రి జానకిరామయ్యను తీవ్రంగా కొట్టారు. పైగా ఆయన కాంగ్రెస్ వాది. ఎనభై ఏళ్ల వార్ధక్యంలో ఆయన్ను విచక్షణా రహితంగా కొట్టడం చాలా బాధవేసింది.

1948 జనవరి ఒకటవ తేదీన నేను మద్రాసులో 'ఆంధ్రపత్రికలో' చేరాను. భార్యా, ఇద్దరు బిడ్డలతో మద్రాసు ట్రిప్లికేన్ జామ్ బజారులో ఓ ఇంట్లో అద్దెకుండేవాణ్ణి. కొన్నాళ్ల తరువాత ఓరోజు అర్ధంతరంగా రామానుజం బాబయ్య మా ఇంట్లో ప్రత్యక్షమయ్యాడు. నేనాశ్చర్యపోయాను. వచ్చినందుకు సంతోషమూ వేసింది. మేముండేది చిన్న గది. ఆ రాత్రి ఉండి మరునాడు వెళ్లిపోయాడు. ఆ తరువాత మరో ఐదేళ్లకు ఆయన మధురైలో కమ్యూనిస్టు పార్టీ సభలకు వచ్చి స్వగ్రామం ఆరుగొలను తిరిగి వెళ్తూ మద్రాసులో రైలు మిస్సయ్యాడు. ఆ రోజు మా ఇంటికొచ్చాడు. ఆయన వెళ్లిపోయిన దగ్గర్నుంచి సిఐడిలు నా వెంట పడ్డారు. మీదేవూరనీ, ప్రసాదరావు మీకు ఎలాంటి బంధువనీ, ఆయనింటిపేరూ, మీ ఇంటి పేరూ ఒకటే కదా! అనీ ప్రశ్నల మీద ప్రశ్నలు వేయడం ప్రారంభించారు. ఆఖరికి 'ఆంధ్రపత్రిక' కార్యాలయానికి కూడా వచ్చి ప్రశ్నించడం మొదలెట్టారు. వారు నన్ను తీవ్రంగా వేధించారు. అయితే ఆయనకు సంబంధించిన ఏ వివరాలూ నేను సిఐడిలకు చెప్పలేదు. ఏది అడిగినా నాకు తెలియదనే చెప్పాను. నాకు కూడా వామపక్ష భావాలుండేవి. దీంతో మా మధ్య ఏవో ఉద్యమ సంబంధాలుండేవనే భావన సిఐడిల్లో ఉండేదేమో తెలియదు.

1981 ప్రాంతాల్లో బెజవాడలో ఆయన రిక్షాలో వెళ్తూ పడిపోయారు. ఆసుపత్రిలో చేరిన విషయం తెలిస్తే నేనూ, నండూరి సుబ్బారావు (ఆకాశవాణి సీనియర్ కళాకారుడు) వెళ్లి చూసొచ్చాం. చిన్న దెబ్బలే తగిలాయని చెప్పారు. *1997*లో ఆయన హైదరాబాద్ నారాయణగూడలో ఓ అద్దె ఇంట్లో ఉండేవారు. రెండు మూడుసార్లు వెళ్లాను. నేను పత్రికారంగంలోనూ, ఆయన రాజకీయ రంగంలోనూ ఉండటం వల్ల బాల్యం తరువాత ఆయనతో సంబంధాలు నాకు చాలా తక్కువగానే ఉన్నాయి.

ఇంటర్వ్యూ : యు.రామకృష్ణ

పొన్నగంటి ఆకు దాల్

ఆలూమేథీ

పొన్నగంటి ఆకు దాల్

కావలసిన పదార్థాలు

పొన్నగంటి ఆకు - 2 కప్పులు
కంది పప్పు - 1కప్పు
ఎండుమిర్చి - 2
కరివేపాకు - 2 రెమ్మలు
పచ్చిమిర్చి - 2
ఉల్లిపాయ ముక్కలు - 1 కప్పు
కారం - అర స్పూను
నూనె - 4 స్పూన్లు
పసుపు - పావు స్పూను
ఉప్పు - తగినంత

తయారు చేయు విధానం

బాండీలో నూనె వేసి కాగనివ్వాలి. అందులో తాలింపు గింజలు వేసి చిటపటలాడాక ఎండుమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి దోరగా వేయించుకోవాలి. తర్వాత పొన్నగంటి ఆకు, పసుపు, ఉప్పు, కారం, నానబెట్టిన కందిపప్పు వేసి కొద్దిసేపు ఉడికించాలి. పొన్నగంటి ఆకు కూర జుట్టుకు, కళ్లకు చాలా మంచిది.

ఆలూ మేథీ

కావలసిన పదార్థాలు

ఉడకబెట్టిన బంగాళదుంప ముక్కలు - పావుకిలో
మెంతికూర - 1గిన్నె
దనియాల పొడి - 2స్పూన్లు
ఉప్పు - తగినంత
పసుపు - పావు స్పూను
కారం - 2స్పూన్లు
నూనె -4లేక 5 స్పూన్లు
గరం మసాలా - 1స్పూన్

తయారు చేసే విధానం

బంగాళ దుంపలు బాగా ఉడికించకుండా ఆఫ్‌బాయిల్ చేయాలి. బాండీలో నూనె వేసి కాగాక జీలకర్ర వేసి వేగనివ్వాలి. అందులో ఉడకబెట్టిన బంగాళదుంపలు వేసి సన్న మంట మీద వేయించాలి. దుంపలు కాస్త మగ్గాక మెంతికూర వేసి బాగా కలుపుతూ వేయించాలి. ఉప్పు, పసుపు, కారం వేసి దనియాల పొడి కూడా వేయాలి. చివరిగా గరం మసాలా కూడా వేసి బాగా కలపాలి. పిల్లలు ఈ ఆలూమేథీని చాలా ఇష్టంగా తింటారు.

బీన్స్ దాల్ కర్రీ

కావలసిన పదార్థాలు

బీన్స్ - పావుకిలో
పెసరపప్పు - 1కప్పు
టమాటా - 1
పచ్చిమిర్చి - 2
నూనె - 4 టీస్పూన్లు
పోపు దినుసులు - 1స్పూను
ఉల్లిపాయలు - 1
దనియాలు - 1స్పూను
పసుపు - పావు స్పూను
కారం - 2 స్పూన్లు
ఉప్పు - తగినంత
తాలింపు గింజలు - 1స్పూను
కరివేపాకు - 2 రెమ్మలు

తయారు చేయు విధానం

కుక్కర్‌లో నూనె వేసి కాగాక తాలింపు గింజలు వేసి వేయించాలి. అందులో ఉల్లి ముక్కలు వేసి దోరగా వేయించాలి. తర్వాత కరివేపాకు, బీన్స్ ముక్కలు, పసుపు, కారం వేసి కలియదిప్పాలి. అందులోనే పెసరపప్పు కూడా వేసి ఉప్పు లేకుండా కుక్కర్ మూత పెట్టి ఉడికించాలి.

రెండు విజిల్స్ వచ్చాక దించి ఆవిరంతా పోయాక ఉప్పువేసి కలియబెట్టాలి. బీన్స్‌లో 'డి' విటమిన్ ఎక్కువగా వుంటుంది.

సిమ్లామిర్చి క్యారెట్ ఫ్రై

కావలసిన పదార్థాలు

సిమ్లా మిర్చి ముక్కలు - 1గిన్నె
క్యారెట్ తురుము - అరగిన్నె
వేయించిన వేరుశనగగింజలు - 4స్పూన్లు
వేయించిన నువ్వులు - 1స్పూను
వెల్లుల్లి - 3రెబ్బలు
జీలకర్ర - 1స్పూను
కారం - 2స్పూన్లు
ఉప్పు - తగినంత
పసుపు - పావు స్పూను
నూనె - 5 స్పూన్లు

తయారు చేసే విధానం

బాండీలో నూనె వేసి కాగాక సిమ్లా ముక్కలు వేయించాలి. కొద్దిగా వేగాక క్యారెట్ తురుము కూడా వేసి మగ్గనివ్వాలి. ఇవి మగ్గేటప్పుడే పసుపు ఉప్పు కూడా వేయాలి. వేరుశనగగింజలు, జీలకర్ర, నువ్వులు, కారం, వెల్లుల్లి అన్నీ కలిపి పొడి చేసి పెట్టుకోవాలి. కూర మగ్గాక ఈ పొడిని చల్లుకుని బాగా కలియబెట్టాలి. ఈ సిమ్లా మిర్చి క్యారెట్ ఫ్రై అన్నంలోకి, రొట్టెల్లోకి చాలా రుచిగా వుంటుంది. ★



సిమ్లామిర్చి క్యారెట్ ఫ్రై

బీన్స్ దాల్ కర్రీ

ఆరోగ్యం

ఆస్తమా అంటే...!

ఆస్తమా వ్యాధితో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి వంద మందిలో పది మంది బాధపడుతున్నారు. అతి వేగంగా పెరుగుతున్న జనాభా, అంతకంతకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, పారిశ్రామికీకరణ ఆస్తమా వ్యాధిగ్రస్తుల సంఖ్యను మరింత పెంచడానికి దోహదపడుతున్నాయి. ఆస్తమాతో బాధపడే వారివల్ల కార్యాలయాల్లో, పాఠశాలల్లో హాజరు శాతం తగ్గే అవకాశం వుంది. అసలు ఆస్తమా అంటే ఏంటి? ఎవరికి, దేనివల్ల వస్తుంది? లక్షణాలేంటి? వ్యాధి నిర్ధారణ చేయడం ఎలా? వంటి విషయాలు ఈ వారం మీకోసం...

డా॥ ఆర్. సుధీంద్ర, (ఎం.డి)
చెస్ట్ ఫిజీషియన్ మరియు ఎలర్జీ స్పెషలిస్ట్
ఫోన్ : 9440285711.

ఆస్తమా అనేది ఊపిరితిత్తులలోని శ్వాసనాళాలకు సంబంధించిన వ్యాధి. ఆస్తమా వ్యాధిగ్రస్తులు తరచూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుంటారు. అంతేకాక దగ్గు, కళ్లె పడటం, శ్వాసలో ఈల వంటి (పిల్లి కూతలు) ధ్వని రావడం మొదలైన లక్షణాలతో బాధపడుతూ ఉంటారు.

ఈ లక్షణాలు కలగడానికి శ్వాసనాళాలలో జరిగే మార్పులే కారణం.

అవి: 1. శ్వాసనాళాల గోడలలోని కండరాలు బిగుసుకు పోవడం.

2. శ్వాసనాళాలలోని లైనింగ్ కణాలు ఉబ్బడం.

3. శ్వాస నాళాలలో అధికంగా మ్యూకస్ పేరుకుపోవడం.

పై కారణాల వల్ల శ్వాసనాళాలు కుంచించుకుపోయి వాటి ద్వారా గాలి పీల్చడంలో, వదలడంలో కలిగే ఇబ్బంది వల్ల ఆస్తమా వ్యాధి లక్షణాలు కలుగుతాయి.

ఎవరికి వస్తుంది?

ఆస్తమా అనేది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి. అంటువ్యాధి కాదు. ఆస్తమా వ్యాధిగ్రస్తులతో మాట్లాడినా, వారితో కలిసి జీవించినా ఇది రాదు. అమ్మ, నాన్న ఇద్దరికీ వుంటే వారి పిల్లల్లో 25-40% వరకు వచ్చే అవకాశం వుంది. అంటే నలుగురు పిల్లలుంటే వారిలో ఒకరికి రావచ్చు, అందరికీ రావాలని లేదు, మరలా వారి పిల్లలకు రావచ్చు.

ఆస్తమా ఏ వయస్సులోనైనా రావచ్చు, స్త్రీ, పురుషులెవరికైనా రావచ్చు. 2/3 వంతు పిల్లలకు వయస్సు పెరిగే కొద్దీ జబ్బు నుండి పూర్తిగా బయటపడే అవకాశం వుంది.

దేనివల్ల వస్తుంది?

ఆస్తమా వివిధ రకాల ప్రేరకాల వల్ల వస్తుంది.

- జలుబు, శ్వాసకోశ వైరల్ ఇన్‌ఫెక్షన్.
- దుమ్ము, ధూళి
- పూల పుప్పొడి
- పక్షి ఈకలు, బొద్దింకలు
- అతి చల్లని /వేడిగాలి- వాతావరణంలో మార్పులు.
- పొగ తాగడం, పొగవెలువడే ప్రదేశాలలో వుండటం.
- పెంపుడు జంతువులు - బొచ్చు కుక్కలు, పిల్లులు
- వ్యాయామం, మానసిక ఒత్తిడి
- ఘాటైన వాసనలు, సెంట్లు, పెయింట్లు
- ఏవైనా ఆహార పదార్థాలు తిన్న ప్రతి సారి వస్తే, వాటికి దూరంగా ఉండాలి. అంతే కాని ప్రత్యేక శ్రద్ధ అవసరం లేదు.

ఇలా అనేక రకాల ట్రిగ్గర్స్ వల్ల ఆస్తమా వ్యాధి వచ్చే అవకాశముంది. ఆస్తమా వ్యాధిగ్రస్తులు వేటికైతే వ్యాధి వస్తుందో గమనించుకొని వాటికి దూరంగా వుండటం వల్ల ఆస్తమా అటాక్స్‌ను తగ్గించుకొనే అవకాశం వుంది.

లక్షణాలు

1. దగ్గు, కళ్లె పడటం (తీగలుగా కాని ముద్దలుగా కాని)

2. ఆయాసం, జబ్బు తీవ్రతను బట్టి మాట్లాడటానికి ఇబ్బంది పడటం, గాలి పీల్చుకోలేక పోవడం, నిద్రాభంగం కలగడం.

3. ఛాతీ బిగుసుకు పోవడం.

శ్వాసలో పిల్లికూతలు వంటి ధ్వని రావడం.

ఆస్తమా చలికాలంలో మాత్రమే రావాలని లేదు. ఏకాలంలోనైనా రావచ్చు. వారికి పడనివి ఎదురైనప్పుడు అది ఏ కాలంలోనైనా రావచ్చు. మిగిలిన సమయాలలో సాధారణ జీవితం గడుపుతారు.

సరైన చికిత్స జరగక పోతే రాను రాను ఆస్తమా వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గి రోజూ బాధపడే పరిస్థితి వచ్చే అవకాశం వుంది.

ఆస్తమా వ్యాధి నిర్ధారణ

వ్యాధి నిర్ధారణ పరీక్షల వల్ల వ్యాధి తీవ్రత తెలుసుకోవడంతో పాటు ఎటువంటి మందులు వాడితే మంచిదో తెలుస్తుంది.

1. లంగ్ ఫంక్షన్ టెస్టింగ్ :

దీని ద్వారా ఆస్తమా వ్యాధిని నిర్ధారించవచ్చు. ఆయాసం తగ్గించే మందు వాడక ముందు ఒక సారి, వాడిన తరువాత (ఇన్‌హేలర్ ద్వారా) మరొక సారి చేయాలి. చేసిన తరువాత పెరుగుదల 10% కంటే ఎక్కువగా వుంటే ఆస్తమా వ్యాధి వున్నట్లే. ఈ పరీక్ష ద్వారా ఊపిరితిత్తుల సామర్థ్యం ఎంత వుందో తెలుస్తుంది.

ఇది ఆస్తమా వున్న ప్రతివారు తప్పని సరిగా చేసుకోవాల్సిన పరీక్ష. మందులు క్రమం తప్పకుండా వాడిన తరువాత ఊపిరితిత్తుల సామర్థ్యం ఎంత మేరకు పెరిగిందో తెలుసుకోవచ్చు. కాబట్టి ఆస్తమా వున్నవారు ప్రతి సంవత్సరం ఒక్కసారైనా ఈ పరీక్ష చేయించుకోవడం వల్ల జబ్బు పెరుగుతోందా? తగ్గుదల వుందా అనేవిషయం తెలుసుకొని మందుల మార్పు చేసుకొనే అవకాశం వుంది.

(నివారణ ఎలా అనేది వచ్చే వారం)

చిన్న కథ

కొవ్వొత్తి

- తంగిరాల చక్రవర్తి

అది క్షేత్రయ్య కళాక్షేత్రం. పెద్ద పెద్ద ఫ్లెక్సీ బ్యానర్లతో, స్వాగత ద్వారాలతో కళారాధకుడైన 'రాఘవ' జయంతి వేడుకలను నాలుగు రోజుల పాటు ప్రభుత్వ అండతో, స్థానిక స్పాన్సర్లతో పెద్ద ఎత్తున చేస్తోంది 'నర్తకి' కళా సంస్థ. శాంత్రో కార్ల హోరు, పోలీసు డిపార్ట్మెంట్ హడావిడితో ఆప్రాంతం సంపన్నుల వివాహ వేడుకల్ని గుర్తుతెచ్చేలా వుంది. సినిమా హీరోయిన్లు రావడంతో పెద్ద ఎత్తున యువతీయువకులు అక్కడకు చేరారు.

రాఘవ నిజంగా బళ్లారి రాఘవ అంత గొప్ప వ్యక్తి కాకపోయినా, తాను నివసించే గ్రామంలో వయోజన విద్య, కులాంతర వివాహాలు, గ్రంథాలయాభివృద్ధి వంటివి చేశాడు. ఊరికి చివరగా వున్న హరిజన కుటుంబాలకు రంగస్థల పద్యాలు నేర్పి, వారిచే నాటకాలు వేయిస్తూ... సమీప కాలేజీ విద్యార్థులకు, చెరకు ఫ్యాక్టరీ ఉద్యోగులకు నాటకాలు నేర్పుతూ ... ఉత్సాహం, స్థోమత వున్న వార్ని సినిమా రంగానికి పంపుతూ గడిపాడు. కుటుంబ ఆర్థిక బాధల్ని ఏమాత్రం లెక్కచేయకుండా నమ్మిన నాటక కళ కోసం జీవితాన్ని కొవ్వొత్తిలా కరిగించిన కీర్తిశేషుడు రాఘవ. స్త్రీ పాత్రలు, స్త్రీలే వేయాలని, తన కుమార్తె రమ చేత వేషాలు వేయించాడాయన. అయితే సినిమా మోజు చూపించి ఆయన ట్రూప్‌లోని గోపి రమను ప్రేమ, పెళ్లి ముసుగులో మద్రాస్ తీసుకెళ్లాడు. కూచుని తింటే కొండలైనా కరుగుతాయనే నానుడిలాగే రాఘవ ఆస్తి, కళకు హారతి అయింది. భార్య పక్షవాతంతో మంచం పట్టింది. సరిగ్గా అదే టైమ్‌లో ఛానళ్లు ఆరంభమయ్యాయి. తన ట్రూప్‌లోని నటులు హైదరాబాద్ వెళ్లిపోయారు. ప్రభుత్వాలు పౌరాణిక నాటకాలను, దేవస్థాన ఉత్సవాలను పట్టించుకోవడం మానేశాయి. గ్రామసీమల్లో జానపద కళాకారులు భిక్షాటన చేస్తూనో, చిత్తుకాగితాలు ఏరుకుంటూనో బతుకు నెట్టుకురాసాగారు. ఆదరణ లేని నాటకం రాఘవ జీవితాన్ని బలి తీసుకుంది. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు ప్రత్యేక రంగస్థల శాస్త్ర విద్య కావాలని, మండలానికొక ఓపెన్ థియేటర్ కావాలని, కళ శ్రామిక ప్రజల్లో చైతన్యం తేవాలని కలగన్నాడు. నాటకం అంటే భోగం మేళం కాదు. ప్రజల్ని తట్టి లేపే మహత్తర శక్తి అని రాఘవ గ్రామగ్రామానికి తిరిగి పాఠశాలల్లో ఏకపాత్రాభినయ ప్రదర్శనలిస్తూ... అర్థంతరంగా ఆకలిచావుకు గురయ్యాడు.

నాటకాన్ని నమ్ముకొని ఉపాధి లేక రాక కీర్తిశేషుడైన రాఘవ శిష్యులు కొందరు తెలివిగా రాఘవ జీవిత చరిత్ర గ్రంథం రాసి అమ్ముకొన్నారు. కొందరు పరిషత్తులు పెట్టి డబ్బు గడించారు. కొందరు ఆడిటోరియంలు కడతామంటూ భూములు, సాంస్కృతిక శాఖ నుండి నిధులు పెద్ద ఎత్తున వసూళ్లు చేశారు.

♦♦♦

"సార్...సార్" రాఘవ జీవిత చరిత్ర కొనండి సార్" అంటోంది రమ. రాఘవ ముఖచిత్రం గల పుస్తకాన్ని ఎడమచేత్తో చంటిపిల్లలా ఎత్తుకొని గేటు ముందు నిలబడి బిచ్చగత్తెలా ప్రాధేయపడుతోంది. ఆమె రాఘవ కుమార్తె అని గుర్తించే వారే లేని దుస్థితి.

"ఏయ్ అమ్మాయ్. అవతలికి పో. ఈరోజు హోంమినిస్టర్ వస్తున్నారు. ఇక్కడ ఎవ్వరూ వుండకూడదు" అని ఎసిపి, ఇతర కానిస్టేబుళ్లు లాఠీ చూపిస్తూ ఆవలకు నెట్టేస్తున్నారు. కొందరు సినిమా స్టార్లను ఎలాగైనా చూడాలని గోడల దగ్గర గుమిగూడారు. తోపులాటలో రాఘవ జీవిత చరిత్ర పుస్తకాలు కిందబడడం, గుంపు ఆ పుస్తకాల్ని, రమను తొక్కుకుంటూ పరుగులు తీయడం క్షణంలో జరిగిపోయింది. రాఘవతోపాటు రంగస్థలంలో పనిచేసినవారు ఆయన గురించి తెల్సినవారు లేకుండానే హాలులో సభ, ఉపన్యాసాలు సాగుతున్నాయి.

తెలుగు నాటకానికిదో సంధికాలం. విచిత్ర పరిస్థితి...నాటకాల పరిషత్తులు నిర్వహించేవారు, కార్యకర్తలు వారే. న్యాయ నిర్ణేతలు వారే. సభ నిర్వాహకులు వారే. నాటకరంగ పెద్దలు వారే. నాటకాన్ని బతికిస్తున్న కళోద్ధారకులు వారే. నాటకాలు ప్రదర్శించడం...బహుమతులు గైకొనడం వారే. పల్లెలనుంచి వచ్చే కొత్త కళాకారులేరి? వారి ఉత్సాహాలకు సమాధి కట్టే స్థితి... ఔత్సాహికులకు ఏమాత్రం ఆదరణ లేని విచిత్ర పరిస్థితి నేడు నెలకొంది.

"అరె! రమా ఏంటి? నువ్విక్కడ!" అంటూ కిందపడ్డ పుస్తకాల్ని పోగు చేసే రమ దగ్గరకు కోటేశు వచ్చాడు.

"ఆ..నువ్వా కోటేశు! బాగున్నావా? గోపి నన్ను మోసం చేసి వదిలేశాడు. వేరే అమ్మాయిని పెళ్లాడాడు. అమ్మకు పక్షవాతం వచ్చింది. నాన్న చనిపోవడంతో పరిస్థితంతా మారిపోయింది. మళ్లీ వూళ్లోనే సుబ్బయ్యగారి పశువుల కొట్టంలో చిన్నగది ఇస్తే అక్కడ వుంటున్నాం..." అంది విలపిస్తూ రమ.

బాధపడకు రమా! నేను మీ కుటుంబానికి నా చేతనైన సాయం చేస్తాను. నేను మీనాన్నగారి దగ్గర ఎన్నో పద్యాలు సాంఘిక నాటకాలు నేర్చుకొన్నాను. ఆయన అక్షర భిక్ష వల్లే నేను ఒక ప్రవేట్ టీవీ చానల్‌కు ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నాను. ఇప్పుడే ఇక్కడే ఈ సందర్భాన్నే యథాతథంగా ప్రజలకు చూపించి రాఘవ జీవిత విశేషాల్ని క్లిప్పింగ్స్‌గా గుర్తుచేస్తా..." అన్నాడు కోటేశ్‌గా పిలవబడే కోటేశ్వరరావు.

"అలాంటి పనులెందుకన్నా! నాకు కావాల్సింది అమ్మ మందులకు డబ్బు... వుంటే ఈ పూట తిండికి బియ్యం" అంది అమాయకంగా రమ.

అవును...నిజంగా ఒక్క రమకే కాదు. ఉద్యోగాలు లేక ...రాక ...నాటకాన్నే నమ్ముకొని నాటకం కోసం జీవితాన్నే ధారపోసి వస్తుందో రాదో తెలియని పెన్షన్ కోసం దరఖాస్తులు చూస్తూ వచ్చే కాస్త పైకంకోసం ఎదురుచూసే నటరాజశేఖరులకు కావాల్సింది అవార్డులు....సన్మానాలు... సువర్ణ హంసలు...నందులు కాదు... ఆకలి తీర్చే ఉపాధి...అదే శాశ్వత ఉపాధి...రాఘవ నాటకం కోసం గ్రామగ్రామాన చెప్పిన... పరచిన అద్భుత రహదారి కోసం మీడియానే ఆయుధంగా మార్చుకొని మంచంలోని రాఘవ భార్య, వీధిలోకి జీవితాన్నే తెచ్చుకొన్న రమ సహాయంతో ఓ డాక్యుమెంటరీ చిత్రాన్ని ఆ క్షణం నుండే ప్రారంభించాడు కోటేశు. భవిష్యత్తును ఊహించుకొంటూ అతన్ని అనుసరించింది రమ.

★

వికాసం

మౌనమేలనోయ్...!

- కె.అంజన

పిల్లలు తమకు ఇష్టం లేని టిఫిన్ పెట్టినప్పుడు, కూర వండినప్పుడు, హోంవర్క్ చేయమన్నప్పుడు వద్దని స్పష్టంగా చెప్తారు. అయితే తమను ఇబ్బంది పెట్టేవారు తటస్తించినప్పుడు, తమకు ఇష్టంలేనిది చేసినప్పుడు కూడా అంతే స్పష్టంగా ఆ పనులు చేయొద్దని చెప్పేలా మనమే నేర్పాలి. ఎందుకంటే చిన్నపిల్లలని కూడా చూడకుండా వికృత చేష్టలకు పాల్పడే వారు మన మధ్యే వుంటారు. ఇది మన దేశంలోనే కాదు ప్రపంచ దేశాలన్నింటా ఈ సమస్య వుంది. అందుకే ప్రతి ఒక్క తల్లిదండ్రులూ తమ పిల్లలకు ఇలాంటి సంఘటనలు ఎదురైతే ఏం చేయాలో, ఎలా బయటపడాలో చెప్పాలి.

"బుజ్జీ! ట్యూషన్‌కి వెళ్లవా! అప్పుడే ఐదైపోయింది. త్వరగా కదులూ..."

"...."

"ఏంట్రా తల్లీ! ట్యూషన్‌కి ఆలస్యమౌతుంది. బయలుదేరూ..."

"....."

"ఏయ్...బుజ్జీ! ఎంతసేపట్నుంచే. నేను ఇంతగా గొంతు చించుకుంటున్నా... ఉలుకూ పలుకూ లేకుండా. అసలు బయటికి రావేంటి! ఈ మధ్య నీకు నిర్లక్ష్యం ఎక్కువైంది. ఎదుటివాళ్ల అడుగుతున్నా సమాధానం చెప్పడంలేదు. ఏమైందే నీకు!"

"...."

"ఇదిగో బుజ్జీ! నాకు బీపీ పెరిగిపోతోంది. ఇన్ని ప్రశ్నలడిగినా ఒక్క మాట కూడా మాట్లాడవా! అసలు నీ సమస్య ఎంటి? నోరు తెరిచి చెప్పకుండా ఎలా తెలుస్తుందే తల్లీ...అసలు ఇలా రా! ...."

మాధవి అంతగా మొత్తుకున్నాక... చివరికి మౌనంగా వచ్చి.... అమ్మ ముందు తల దించుకుని నిలబడింది బుజ్జి. చిన్నారి వాలకమేదో తేడాగా అనిపించిందా తల్లికి.

"ఏమైందిరా! ఎందుకిలా మూడీగా వున్నావ్!! నా మీద అలిగావా? లేకపోతే తమ్ముడితో డిష్యుం డిష్యుం అయ్యిందా? నాకు చెప్పవూ... నేను నీ జట్టు కదా!" బుజ్జి చెవిలో రహస్యం చెప్తున్నట్టు చిన్నగా అంది మాధవి.

తల్లి అలా ప్రేమగా అడిగేసరికి బుజ్జి మనసులోని బాధ కన్నీళ్ల రూపంలో బయటికొచ్చింది. వెక్కుతూ...

"నేను ఇవాళ ట్యూషన్‌కి వెళ్లనమ్మా..." అంది ఒక్కొక్క అక్షరం కూడపలుక్కుని.

"ఏం ఎందుకని! అక్కడ టీచర్ నిన్నేమైనా అన్నారా! అంటే చెప్పు. మన పటాలం అంతా వెళ్లి టీచర్‌తో ఫైటింగ్ చేసేద్దాం" అంది రెండు పిడికిళ్లు బిగిస్తూ...

"టీచర్ ఏమనలేదు"

"మరి... ఈ చిట్టి తల్లిని బాధ పెట్టింది ఎవరబ్బా...."

"మరీ... మరీ..."

"ఊ... మా బుజ్జిని ఏడ్పించిన రాక్షసుడు ఎవరు? వాడికెన్ని గుండెలుండాలసలు?"

"అదమ్మా... మరేమో! ఎవరూ లేరు. నేను ట్యూషన్‌కి వెళ్లనంతే... ఎప్పటికీ వెళ్లనంతే..." అంటూ గబాల్న బెడ్‌రూమ్‌లోకి పరుగుదీసింది. దాంతో మాధవి హతాశురాలైంది. అక్కడేదో సమస్య వుందని మాత్రం తెలుస్తోంది. కానీ అదేంటనేది పాప బయటపెట్టడంలేదు. తెల్సుకోవాలని లోపలికెళ్లింది. ఎంతోసేపు బుజ్జగించి... ఆ మాటా ఈ మాటా చెప్పి... ఎలాగో విషయం చెప్పించుకోగలిగింది తనతో.

"అక్కడ ట్యూషన్ టీచర్ వాళ్లబ్బాయి వున్నాడు కదా.... ఆ... అన్న వుంటే నేను ట్యూషన్‌కి వెళ్లను. ఆ అన్న పిచ్చి పనులు చేస్తున్నాడు.... నే వెళ్లనంతే..." అంటూ మంచం కింద దూరింది బుజ్జి. పసిది అన్నీ విడమరిచి చెప్పలేకపోయినా విషయం ఏంటో మాధవికి అర్థమైంది. ట్యూషన్ కెళ్లి టీచర్‌తో మాట్లాడాలని నిశ్చయించుకుంది. అయితే ఆ బాధను, చికాకును చిన్నారి మనసు నుంచి చెరిపేయడం ఎలాగా అన్న ఆలోచనలో పడిపోయింది.

♦♦♦

పిల్లలు తమకు ఇష్టం లేని టిఫిన్ పెట్టినప్పుడు, కూర వండినప్పుడు, హోంవర్క్ చేయమన్నప్పుడు వద్దని స్పష్టంగా చెప్తారు. అయితే తమను ఇబ్బంది పెట్టేవారు తటస్తించినప్పుడు, తమకు ఇష్టంలేనిది చేసినప్పుడు కూడా అంతే స్పష్టంగా ఆ పనులు చేయొద్దని చెప్పేలా మనమే నేర్పాలి. ఎందుకంటే చిన్నపిల్లలని కూడా చూడకుండా వికృత చేష్టలకు పాల్పడే వారు మన మధ్యే వుంటారు. 'ఇది మన దేశంలోనే కాదు ప్రపంచ దేశాలన్నింటా ఈ సమస్య వుంది. అందుకే ప్రతి ఒక్క తల్లిదండ్రులూ తమ పిల్లలకు ఇలాంటి సంఘటనలు ఎదురైతే ఏం చేయాలో, ఎలా బయటపడాలో చెప్పాలి.

మామూలుగా పిల్లలను అందరూ ముద్దు చేస్తారు. దానికీ దీనికీ తేడా వుంటుంది. ఆ స్పర్శలోని భేదాన్ని పిల్లలు ఇట్టే పసిగడతారు. ప్రేమతో కూడిన స్పర్శ, మాటలు, ఆలింగనం వల్ల వారికి ఎటువంటి ఇబ్బంది వుండదు. ఇది కేవలం బిడ్డ పట్ల ఆప్యాయతను మాత్రమే పంచే స్పర్శ. అదే దుర్బుద్ధితో కూడినదైతే పిల్లలకు ఇబ్బందిగా అనిపిస్తుంది. భయంగా వుంటుంది. ఎప్పుడెప్పుడు అక్కడినుంచి, ఆ వ్యక్తి నుంచి తప్పించుకుని వెళ్లిపోదామా అనిపిస్తుంది. అయితే అటువంటప్పుడు వెంటనే ఒద్దని చెప్పగలగాలి. పైగా స్కూల్లోగానీ, ఇంట్లోగానీ, మరెక్కడైనాగానీ పిల్లలకు ఇలాంటి 'బ్యాడ్ అంకుల్స్', 'బ్యాడ్ అన్నయ్య'లు తారసపడినప్పుడు వారి గురించి వెంటనే... అమ్మతోనో, టీచర్‌తోనో... తనకు నమ్మకమైన వారితో పంచుకోమని చెప్పాలి. అదేవిధంగా అసలు విషయాన్ని వదిలిపెట్టి పెద్దలు పిల్లలదే తప్పన్నట్టు వారిని నిందించకూడదు. అలాగే మరో ముఖ్యమైన విషయంలో కూడా పిల్లలకు స్పష్టత వుండడం అవసరం. తమ శరీరం పూర్తిగా తమ సొంతమని... ఇతరులెవరూ తమ ఇష్టం లేకుండా తాకడం కూడా తప్పేనని వారికి తెలియచేయాలి. ఇందుకు విరుద్ధంగా ఏదైనా జరిగితే మౌనం ఏమాత్రం పనికిరాదని సన్నిహితులతో పంచుకొంటే సమస్య నుంచి బయటపడొచ్చని తెలియచెప్పాలి.

★

క్రైమ్ కథ

రెండు బుల్లెట్లు

- యర్నాగుల సుధాకరరావు

మార్చురీగది వరండాలో డిమ్‌లైట్ వెలుగుతోంది. అక్కడ అర్ధరాత్రివేళ ఎవరూ ఉండరు. వుండాల్సిన నైట్‌వాచర్ తాగి ఎక్కడో పడుకుండిపోయాడు. గుబురుగా పెరిగిన పొదల వెనుక నుంచి చూశాడు నల్లని దుస్తులు వేసుకున్న జేమ్సు.

అప్పుడే జేబులో వైబ్రేషన్‌లో ఉన్న సెల్ గుర్రెత్తిపోతుంటే తీసి చెవికి అదిమాడు. "ఎక్కడ చచ్చావు? ఆ సెల్వమ్‌ను జాగ్రత్తగా మన చేతులకు మట్టి అంటకుండా చంపురా అంటే నేరుగా వెళ్లి నా పిస్తోలుతో కాల్చి చంపుతావా? ఇప్పుడు మన అదృష్టం బావుంది. డాక్టర్లు సమ్మెలో ఉన్నారు. పోస్టుమార్టమ్ జరిగి ఉంటే ఈపాటికి అరెస్టయ్యేవాణ్ని. బుల్లెట్లు బయటికి తీస్తారు. వాటి మీదున్న నెంబర్లతో అవి నన్ను పట్టిస్తాయి" లబోదిబోమన్నాడు రజాక్.

"నువ్వు నసపెట్టి చంపకు. నాకేం తెలుసు? నీ మీద పోలీసు రైడింగ్ అయినప్పుడు నీవద్ద ఉన్న బుల్లెట్ల నంబర్లు నోట్‌చేసుకుని పోయారని చెప్పలేదుగా నాకు. నీ పిస్తోలుతో పెద్దశబ్దం లేకుండా బుల్లెట్ దూసుకుపోతుంది. నీకు చెప్పా పెట్టకుండా నీ అమ్యునిషన్ వాడాను. ఇదిగో శవాలగది ముందు రక్తం రుచి మరిగిన పిశాచంలా ఉన్నాను. నువ్వు భయపడకు. ఎలాగైనా సెల్వమ్ శవంలోంచి బుల్లెట్లు రెండూ తీసుకుని వచ్చేస్తాను" లోగొంతుతో విసుగ్గా చెప్పాడు.

"మైగాడ్ మార్చురీలోకి వెడుతున్నావా ఇంత రాత్రివేళ!"

"లేదు అందరికీ చెప్పి రేపు ఉదయం మార్చురీకి ఎర్రరిబ్బన్ కట్‌చేసి వెడతాను. పెట్టవయ్యా ఫోను" అని చెప్పి సెల్ జేబులో వేసుకుని మార్చురీ గది ముందుకు వెళ్లాడు జేమ్సు.

అతి సమీపంలో చలికి వణుకుతున్న నక్కలు ఊళలు వేసేసరికి ఒక్కసారి జలదరించింది. అవి గుర్రుగా చూస్తున్నాయి. వాటిని అదిలించి తలుపులకు వేసిన చిన్న తాళాన్ని తనతో తెచ్చిన తాళాలగుత్తితో తీయసాగాడు. పాతతాళం ఊడివచ్చింది. వెంటనే లోపలికి వెళ్లాడు. ముక్కుపుటలు ఎగిరెగిరిపడ్డాయి. శవాల కంపు గుప్పుమంది. కడుపులో తిప్పడం ఆరంభమైంది. పెద్ద రుమాల్‌ను ముక్కుకు చుట్టేశాడు. ఒక ట్రేలో ఉంచిన సెల్వమ్ శవం మంచుముక్కల మధ్యనుంచి వికృతంగా కన్పించింది. చూసి దడుచుకున్నాడు.

ఆ శవాన్ని ఇవతలికి లాగాడు. నుదుటి మీద బుల్లెట్ గాయంలోకి తను తెచ్చిన స్పించర్‌ను



నెట్టేసి బుల్లెట్‌ను పట్టుకుని లాగసాగాడు. అతికష్టంమీద వచ్చేసింది. నల్లని రక్తం కారింది. మరో బుల్లెట్‌ను మెడలోంచి స్పించర్‌తో లాగేశాడు. రెండుబుల్లెట్లనూ వెంటనే జేబులో వేసుకుని శవాన్ని యథాతథంగా పెట్టేసి వెనుదిరిగాడు. తాళం జాగ్రత్తగా వేసేసి పొదల వెనుక ఉన్న మోటారుబైక్ ఎక్కి దూసుకుపోయాడు.

అప్పుడు రాత్రి ఒంటిగంటైంది. చలిలో కూడా చెమటలు పోసినందుకు జేమ్సుకు తలబరువెక్కింది. ఏదేమైనా మార్చురీ అంత నరకకూపంగా ఉన్నందున తను ఇలా అయిపోయాడనుకుని నైట్ టీస్టాల్ ముందు మోటారుబైక్ ఆపి టీగ్లాసు అందుకున్నాడు. అక్కడ టీ తాగుతున్న వారంతా జేమ్సు వైపు కొరకొరా చూస్తూ దూరం జరిగారు. వాళ్లు ముక్కు మూసుకున్నారు. అప్పుడే వచ్చిన పెట్రోలింగ్ పోలీసులు టీ గ్లాసులు అందుకుని జేమ్సును చూశారు.

"ఏయ్ మిస్టర్! ఏంటీ నీవద్ద అంత దుర్గంధంగా ఉంది?". ఆ చేతులకు రక్తపు మరకలు ఏంటి?" అని పట్టుకున్నారు. జేమ్సు వారిని విదిలించుకుని తడబడిపోతూ గ్లాసు కిందపడేసి మోటారుబైక్ వైపు పరుగులు తీశాడు. తరిమి పట్టుకుని వ్యాన్‌లో పడేశారు. మోటారుబైకును ఒక కానిస్టేబుల్ తీసుకుని ఠాణాకు నడిచాడు. వ్యాన్‌లోంచి తప్పించుకునే ప్రయత్నం చేయకుండా జేమ్సు తలకు పిస్తోలును గురిపెట్టి కదలకుండా చేశాడు యస్ఐ.

ఠాణాలోకి వెళ్లాక జేమ్సును కట్టిపడేసి జేబులు వెతికారు. అతడి వద్ద పిస్తోలు, దుర్గంధంతో ఉన్న రెండుబుల్లెట్లను చూశాక పోలీసులకున్న నిద్రమత్తు వదిలింది. అప్పటికే జేమ్సు సెల్ గుర్రుగుర్రుమన సాగింది. వెంటనే యస్ఐ సెల్ ఓపెన్ చేశాడు.

"ఏంటి పొడిచేస్తానని మార్చురీకి వెళ్లావుగా ఆ సెల్వమ్‌గాడి శవాన్ని గుర్తుపట్టావా? శవంలోనుంచి బుల్లెట్లను వెలికితీయడం డాక్టర్లపని. రేపు పోస్టుమార్టమ్ చేసే డాక్టరుతో నేను ఒప్పందం కుదుర్చుకున్నాను. శవంలోని బుల్లెట్లను మార్చేస్తానన్నాడు. నువ్వు వచ్చేయ్ శవాన్ని నీవు కత్తులతో కోసి ఛిద్రం చేయకు. లేనిపోని అనుమానాలు వస్తాయి. ఏయ్ నేను ఇంతగా చెబుతుంటే ఉలుకూపలుకూ లేకుండా ఉన్నావు" అవతలివైపు నుంచి రెట్టించాడు రజాక్.

యస్ఐ సెల్ ఆపేసి జేమ్సును చూసి "మార్చురీలోకి అర్ధరాత్రి వేళ వెళ్లి సెల్వమ్ శవంలో ఉన్న బుల్లెట్లను తీసుకుని వచ్చేస్తావా? నీతో ఇలా చేయించిన వాడెవడు?" అని అడిగాడు.

జేమ్సు తల దించేసుకున్నాడు.

"మా చేతులకు పనిచెప్పకుంటేనే మంచిది. లేకుంటే చితికిపోతావు. అసలు నువ్వెవరు? కొత్త ముఖానివి. నిన్ను ఇక్కడెప్పుడూ చూడలేదు. మార్చురీలోని శవంలోంచి బుల్లెట్లను తీసుకుని వచ్చావంటే నీ ధైర్యం గొప్పది. నువ్వే చంపిఉంటావు. ఏదీ దాచకుండా చెప్పేయ్" లాఠీతో భుజం తట్టాడు యస్ఐ.

జేమ్సు సెల్వమ్‌ను ఎలాచంపిందీ వివరించాడు.

కలకత్తాకు ఏదో పనిమీద వచ్చిన రజాక్ కిరాయికి హత్య చేసేవాడు కావాలని ఎవరెవరికో. చెప్పాడట. వాళ్లు నన్ను చూపించారు. రజాక్ నాకు మూడులక్షల కిరాయి ఇస్తానన్నాడు. సెల్వమ్‌ను చూపిస్తే నేను పిస్తోలుతో చంపేశాను. ఆ పిస్తోలు రజాక్‌దే. అంతకుముందు పోలీసులు రజాక్ ఇంటిని సోదా చేసినప్పుడు నెంబర్‌గల బుల్లెట్లు దొరికాయి. పిస్తోలుకు లైసెన్సు ఉంది. నోట్‌చేసుకున్నారు. ఇప్పుడా సెల్వమ్ శవంలో బుల్లెట్లు దొరికితే తాను దొరికిపోతానని భయపడుతున్నాడు. అందుకే మార్చురీకి వెళ్లి బుల్లెట్లను తీసుకొచ్చాను" అని జేమ్సు వివరించాడు.

"సెల్వమ్ హత్యకు కారణం?"

"నేను అడగలేదు. రజాక్ చెప్పలేదు. నేను గమనించిన వరకు ఆ ఇద్దరి మధ్య పాత కక్షలున్నాయి".

ఆ రాత్రి రజాక్ ఇంటికి వెళ్లి పడుకున్నవాణ్ని లేపి వ్యాన్‌లోపడేసి ఠాణాకు తీసుకెళ్లి మరుసటి రోజు ఇద్దరినీ కోర్టు బోనులో నిలిపారు పోలీసులు. ★

మార్గదర్శక కథాగ్రంథాలు

తెలుగు కథా సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన తొలితరం తెలుగు రచయితల్లో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు అగ్రగణ్యులనదగినవారు.

నిజానికి సంప్రదాయమూలాలు సమాజంలో బలీయంగా నాటుకునివున్న నాటి రోజుల్లోనే ప్రాచీనమైన ఆచారాలు, మూఢవిశ్వాసాలపట్ల ఒక విముఖతనూ, తర్కబద్ధమైన ఆలోచనలను ప్రోది చేస్తూ నాటి జీవన సంఘర్షణనూ, అలాగే వ్యవహారిక భాషపట్ల, సంఘ సంస్కరణలపట్ల గాఢమైన ఆచరణాత్మక వైఖరిగల రచయిత శ్రీపాదవారు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు రాసిన కథలు ఈ తరానికి అందించే ప్రశంసనీయమైన కృషిలో భాగంగా వడ్లగింజలు, కలుపుమొక్కలు, మార్గదర్శి పేరిట సంపుటాలను ప్రగతి పబ్లిషర్స్, హైదరాబాద్ వారు ప్రచురించారు.

'వడ్లగింజలు' శాస్త్రిగారి కథల్లో చాలా పేరెన్నికగన్న రచన. ఇందులో కొత్తచూపు, గుర్రప్పందాలు, జాగ్రత్త పడవలసిన ఘట్టాలు, తల్లిప్రాణం, కూతుళ్ళతల్లి, ముళ్లచెట్టూ కమ్మని పువ్వునూ, యావజ్జీవం హోష్యామి షట్కర్మయుక్తా అని మొత్తం తొమ్మిది కథలున్నాయి. వడ్లగింజలు నిజానికి చాలా చిన్న కథాంశమే. చదరంగం ఆటలో నిపుణుడైన శంకరప్ప రాజుగారి సంస్థానంలో ప్రవేశించడానికి పడ్డ అవస్థలు, అతనికెదురైన అవరోధాలు చివరకు ఎలాగైతేనేం రాజును కలిసి ఆయనతో చదరంగం ఆడి తన మేధస్సుతో ఎలా విజేయుడైందీ చెప్పేకథ. పాత్రల మనస్తత్వ చిత్రణకు, ఆనాటి దివాన్ గిరీల దర్పంతో కూడిన వైఖరులకూ అద్దం పట్టే రచన 'వడ్లగింజలు'. అలాగే తల్లీకూతుళ్ళ అనుబంధాలను ఒకవంక, అత్తాకోడళ్ల సంఘర్షణలను మరో వంకా, నాటి స్త్రీ సహజ పాత్ర చిత్రణంతో అద్భుతంగా ఆవిష్కరించిన కథలు 'తల్లిప్రాణం', 'కూతుళ్ళ తల్లి' అలాగే దంపతుల మధ్య భిన్న అభిరుచులు, అభిప్రాయాలూ ఎలా సంఘర్షణాయుతమవుతాయో 'యావజ్జీవం హోష్యామి' కథలో చూడగలం. సంభాషణతో కథను ఎంతబాగా దృశ్యీకరించి చూపించవచ్చో అంత రంజుగా చూపిస్తుంది 'షట్కర్మయుక్తా'.

ఇక 'కలుపుమొక్కలు' సంపుటిలో ఏడు కథలున్నాయి. 'అన్నంత పనీ జరిగింది, విమానం యెక్కబోతూనూ, ఇల్లు పట్టిన వెధవాడబడుచు, కీలెరిగినవాత, కలుపుమొక్కలు, గూడుమారిన కొత్తరికం, అరికాళ్ల కింద మంటలు' అనే కథలు ఈ ఏడున్నూ. తెలుగులో గొప్పకథలుగా చెప్పుకునే వాటిల్లో వీటిల్లోవీ వున్నాయి. 'విమానం యెక్కబోతూనూ...' అనేది చారిత్రక కథ. రాణిమల్లమ్మదేవి వీరగాథ ఇది. రాచరికపు వెలమస్త్రీ ఆత్మాభిమానానికి అద్దంపట్టే రచన. ఆత్మరక్షణకు స్త్రీలు యుద్ధం చేయాలనే మల్లమ్మ భర్త గౌరవానికి లోపంరాకూడదని ఆత్మహత్య చేసుకుంటుంది. స్త్రీలను తోటి స్త్రీలే హింసించడానికి ఆనాటి రోజుల్లో బాలవితంతువులు ఎదుర్కొనే మానసిక అపసవ్యతలే హేతువని 'ఇల్లు పట్టిన వెధవాడపడుచు', 'కీలెరిగినవాత' కథలు చెబుతూ పరివర్తన మార్గాన్ని సూచిస్తాయి. 'అన్నంత పనీ జరిగింది' కథ పురుషాహంకారాన్ని సహించని స్త్రీ పాత్రను ఆనాటికే మనముందుంచే రచన. కూతురుపట్ల తండ్రి అవ్యాజానురాగాన్ని కూడా పట్టి చూపే రచన ఇది.

ఇక 'మార్గదర్శి' కథల సంపుటిలో తొమ్మిది కథలున్నాయి. శుభికే! శిర ఆరోహ, తాపీమేస్త్రి రామదీక్షితులు బి.ఎ., గులాబీ అత్తరు, మార్గదర్శి, కన్యాకాలే యత్నద్వనితా, రాచపీనుగు తోడు లేకుండా వెళ్ళదు, ఇలాంటి తవ్వాయి వస్తే, బ్రాహ్మణాగ్రహారం, నాటకం అనే కథలగుచ్ఛం ఇది. గులాబీ అత్తరులో అత్తరు సాయిబు రాజదర్శనం దొరకక కోటగోడ కేసి పగలగొట్టిన అత్తరుసీసా, అదే సమయంలో లోపలినుంచి వచ్చిన రాజుగారినీ, రాజుగారి గుర్రాన్నే కాదు నేటికీ చదివిన పాఠకులను ఆ అత్తరు పరిమళంతో ముంచెత్తుతూనే వుంటుంది. 'కన్యాకాలే యత్నద్వనితా' కథలో వితంతువు ప్రేమవివాహం గురించి విశదపరుస్తూ పెళ్లికాకముందు తాను ప్రేమించిన యువకుడి ఇంట అతని భార్యని మంచి చేసుకుని స్థానం సంపాదించడమనే గొప్ప అసాధారణ విషయాన్ని వాస్తవంచేసి చూపించడం నిజంగానే నివ్వెరపరుస్తుంది. కులమతవివక్ష, అస్పృశ్యత, మతం మార్పిడి అన్న ఇతివృత్తంతో విమర్శనాత్మకంగా, వ్యంగ్యంగా చేసిన రచన 'ఇలాంటి తవ్వాయి వస్తే...' ఒకమతం ఇవ్వలేని సాంఘికగౌరవాన్ని మరోమతం ఇవ్వడం ఆనాటి అగ్రవర్ణ అమానుష అసంబద్ధ వైఖరులను ఈ కథలో వ్యంగ్యంగా తూర్పారబట్టారు శాస్త్రిగారు. నిరుద్యోగం కంటే భేషజాలు లేకుండా ఏ వృత్తినైనా గౌరవంగా నిర్వర్తించడం మేలని గొప్ప సంస్కారపూరితంగా ప్రబోధించే కథ 'రామదీక్షితులు బి.ఎ'.

ఏమైనా ఈ కథలన్నీ ఒకనాటి తెలుగువారి జీవితాలనూ, పాత్రల మనస్తత్వాలనూ, సంఘ సంస్కరణాభిలాషతో నాడు సంసారాల్లో కలిగిన అతలాకుతలాలను, కులాలు, శాఖలు, ఇంటిపేర్లు ఇవన్నీ దాపరికం లేకుండా వెల్లడిస్తూ ఎక్కువ భాగం సంభాషణాత్మకంగా సాగిన కథలు. బ్రాహ్మణ్యం, గోదావరీ తీర నేపథ్యం ఎక్కువగా తొంగి చూసేమాట నిజమే. నిజానికి ఆనాటి సమస్యలు ఈనాడు అదేరీతిలో లేనప్పటికీ, నేటి స్థితిగతులకు కూడా వర్తించే పాత్రల వ్యవహారశైలి, మనస్తత్వ చిత్రణం ఈ కథల్లో తొంగిచూస్తూ, ముఖ్యంగా సంభాషణలు రాసే టీవీ సీరియల్స్, సినిమా కథకులకు ఒక గొప్ప మార్గదర్శక ఆకార కథాగ్రంథాలుగా అలరారగలిగే సంపుటులే ఇవన్నీను.

- సుధామ







వడ్లగింజలు , కలుపు మొక్కలు, మార్గదర్శి

- శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారి కథల సంపుటాలు.
ఒక్కొక్క సంపుటి వెల - 120 రూ/- చొప్పున.
ప్రచురణ - ప్రగతి పబ్లిషర్స్, 3-11-275/ 1, ప్లాట్ నెం. 2, శ్రీశంకర్‌కాలని, ఎల్.బినగర్, హైదరాబాద్ 74.

హైదరాబాదు - 040 - హాంబర్గ్

జర్మనీలో బెర్లిన్ తర్వాత రెండవ అతిపెద్ద నగరం హాంబర్గ్. ఆ దేశంలోకెల్లా అతిపెద్ద ఓడరేవు ఉన్నది ఆ నగరంలోనే. ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఆ నగరం భిన్న సంస్కృతుల సమ్మేళనం. అలాంటి హాంబర్గ్‌ను హైదరాబాదులో నివసిస్తున్న స్వదలా స్వామి సందర్శించారు. పర్యాటకులెవరైనా తొలుత ఆకర్షితులయ్యేది ఆ ప్రదేశపు బాహ్యసౌందర్యానికే. ఆ తర్వాతనే అక్కడి చరిత్ర, నేపథ్యం, ప్రాధాన్యతలోకి వెళతారు. స్వదల తన కెమెరా నేత్రంతో అక్కడి సౌందర్యాన్ని బంధించడమే కాకుండా, వాటి వెనుక ఉన్న అర్థాలనూ కనుగొనే ప్రయత్నం చేశారు. హైదరాబాదులోని జర్మన్ సాంస్కృతిక కేంద్రం 'గోథా జంట్రుమ్' సహకారంతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు 'హైదరాబాదు-040-హాంబర్గ్' అని పేరు పెట్టడం సముచితంగా ఉంది. కవయిత్రి, కథకురాలు, టీచరు, ఫిల్మ్ ఎడిటర్ లాంటి బహుముఖ రంగాలతో స్వదలకు ఉన్న పరిచయం ఈ ఫొటోల్లో ప్రతిబింబిస్తుంది. హాంబర్గ్ ఓడరేవు సుందరదృశ్యం నుండి మొదలు పెట్టి, నగరంలోని చారిత్రక, ఆధునిక భవనాలు, మ్యూజియంలతో పాటు అక్కడి చర్చీలను, మసీదులను కూడా ఆమె ఎంతో నైపుణ్యంతో ఫొటోలు తీశారు. అక్కడి జీవనాన్ని, బీటిల్స్ పార్క్ లాంటి విలక్షణ సంస్కృతీ చిహ్నాలను ఆమె చిత్రీకరించారు. ఆకురాలు కాలంలో తీసిన ఈ ఫొటోలలో ఎండుటాకుల్లో సగం మునిగిపోయిన రెండు సైకిళ్ల లాంటి ఛాయా చిత్రాలు ఆమె సౌందర్యదృష్టికి ప్రతీకగా నిలుస్తాయి. హాంబర్గ్ నగరంలో దుర్భరపరిస్థితుల్లో వీధుల్లోనే కాలంగడిపే వలస కార్మికులనూ ఆమె చూపించారు. వీటన్నింటినీ మించి హాంబర్గ్ నగరంలో 55వేలమంది ప్రాణాలను బలిగొన్న నాజీ చిత్రహింసలశిబిరం నడిచిన భయంకరమైన చరిత్ర కూడా ఉంది. ఆ ప్రదేశాన్ని, అక్కడి ఆకులు రాలిపోయి, బెరడు వూడి వస్తున్న ఒక చెట్టును ఫొటో ద్వారా చూపిన స్వదల కళానైపుణ్యం గురించి ప్రత్యేకంగా చెప్పకోవచ్చు. ఈ ఫొటోలను ఇటీవల హైదరాబాదు, కళాకృతి ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శించారు.

- విజయరావు.

మేక తెలివి

-చెర్రీ

అనగనగా ఒక మేక. అది చాలా తెలివిగలది. అది తెల్లగా చాలా బాగుండేది. దానికి ఏడు పిల్లలు. వాటిని చాలా ప్రేమగా చూసుకునేది. వేరే జంతువులు ఏవైనా తన పిల్లలను తింటాయేమో అని కంటికి రెప్పలా కాపాడుకునేది. అయితే దాని ఇంటికి దగ్గరలోనే ఒక తోడేలు ఉండేది. అది ఆ మేక పిల్లలను తినాలని కాచుకుకూర్చుంటుంది. తల్లి మేక తన పిల్లలను ఆ తోడేలు బారిన పడకుండా చాలా జాగ్రత్త పడుతుంది. ఆ తల్లిమేక ఎప్పుడు బయటికి వెళ్తుందా అని ఎదురు చూస్తుండేది తోడేలు.

ఒక రోజు తల్లిమేక తన పిల్లలకు ఆహారం తీసుకురావడానికి బయటికి వెళ్తుంది. అయితే వెళ్లే ముందు తన పిల్లలకు చాలా జాగ్రత్తలు చెప్తుంది. 'ఆ తోడేలు వస్తుంది జాగ్రత్త. నేను వెళ్లాక ఎవరైనా తలుపు కొడితే తీయకండి. ముందు తలుపు సందులోంచి కాలు చూపించమనండి. నా కాలు తెల్లగా ఉంటుంది కదా. అందుకే తెల్లగా ఉంటేనే తీయండి. తోడేలైతే నల్లగా ఉంటుంది. జాగ్రత్తగా ఉండండి. తలుపు అస్సలు తీయొద్దు" అని మళ్లీ మళ్లీ చెప్పి వెళ్తుంది.

ఇదంతా ఓ చెట్టు చాటునుండి గమనిస్తుంది తోడేలు. ఆ పిల్లలను తినేయడానికి ఇదే మంచి అదును అనుకుంది. కాసేపయ్యాక తోడేలు వచ్చి తలుపు కొడుతుంది.

అప్పుడు మేక పిల్లలు "ఏంటి అమ్మ అప్పుడే వచ్చిందా? ఇంతకుముందే కదా వెళ్లింది" అని ఒకదానికొకటి అనుకుంటూ "ఎవరూ?" అని అడుగుతాయి.

"నేను మీ అమ్మను" అని చెప్తుంది తోడేలు.

"అయితే తలుపు సందులోంచి కాలు చూపించు" అని అంటాయి. అప్పుడు తోడేలు సరేనని కాలు చూపిస్తుంది.

దాని కాలు నల్లగా ఉండేసరికి "నువ్వు తోడేలువి. మాకు తెలుసు. మా అమ్మ కాలు తెల్లగా ఉంటుంది. మేం తలుపు తియ్యం" అంటాయి. ఇక తోడేలు ఏమీ చేయలేక వెళ్లిపోతుంది.

ఎలాగైనా ఆ తల్లి మేక వచ్చేసరికి ఈ పిల్లలను తినేయాలి. ఇదే మంచి అవకాశం. వాళ్ల తల్లినని ఎలాగా నమ్మించడం? అని ఆలోచిస్తుంది తోడేలు. దానికి ఒక ఉపాయం వచ్చింది. వెంటనే ఒక కొట్లోకి వెళ్లి చాక్‌పీసులతో వల్లంతా రాసుకుంటుంది.

ఇప్పుడు మళ్లీ ఆ మేక ఇంటికి వెళ్లి "నేను మీ అమ్మను వచ్చాను. తలుపు తీయండి" అని అంటుంది.

అప్పుడు ఆ పిల్లలు "ఏదీ తలుపు సందులోంచి కాలు చూపించు" అని అడుగుతాయి. సరేనని తోడేలు కాలు చూపిస్తుంది. అది అప్పటికీ నల్లగానే ఉంటుంది.

దీంతో మేక పిల్లలు "నువ్వు మా అమ్మవి కావు. మేం తలుపు తియ్యం" అని అంటాయి.

ఈ సారి కూడా తలుపు తీయకపోయే సరికి "ఈ పాడు పిల్లలు కూడా వాళ్ల అమ్మలాగా తెలివైనవే. నేను ఎలాగైనా వాళ్లమ్మనని వీటిని నమ్మించాలి" అనుకుంటూ అక్కడి నుంచి వెళ్తుంది.

మళ్లీ ఆలోచనలో పడుతుంది తోడేలు. ఆ తల్లి మేక వస్తే కుదరదు. మంచి అవకాశం చేజారిపోయినట్టే. ఎలాగైనా వాటిని తినెయ్యాలనుకుంటుంది. ఇంకో ఉపాయం ఆలోచిస్తుంది. ఈసారి కొట్లోకి వెళ్లి పిండిలో పొర్లి వస్తుంది.

"నేను మీ అమ్మను. తలుపు తియ్యండి" అంటూ తోడేలు తలుపు కొడుతుంది. అప్పుడు మేక పిల్లలు మళ్లీ కాలు చూపించమంటాయి. తోడేలు కాలు చూపిస్తుంది. తెల్లగా ఉండడంతో పిల్లలు తమ తల్లే వచ్చిందనుకుంటాయి. ఆనందంతో అమ్మ వచ్చేసిందంటూ తలుపు తీస్తాయి. తీరా తలుపు తీశాక తోడేలు ఉంటుంది. అది గబగబా లోపలికి వచ్చి ఒక్కో పిల్లను మింగేస్తుంది. అలా ఆరు పిల్లలను మింగేస్తుంది. ఒక పిల్ల మాత్రం గజ గజ వణికిపోతూ వేరే గదిలో తలుపు చాటున దాక్కుంటుంది.

ఆరు పిల్లలను మింగేయడంతో పొట్ట కదలకుండా ఉంటుంది తోడేలుకు. నెమ్మదిగా ఒక చెట్టు దగ్గరికి వెళ్లి పడుకుంటుంది.

■■■

కాసేపయ్యాక తల్లి మేక పిల్లలకు ఆహారం తీసుకుని గబగబా వస్తుంది. తలుపు తీసి ఉండే సరికి ఏమైందో అనుకుంటూ లోపలికి వెళ్లి పిల్లలను పిలుస్తుంది. తలుపు చాటున దాక్కున్న పిల్ల వాళ్లమ్మను గుర్తుపట్టి అమ్మా... అమ్మా... అంటూ తల్లి మేక దగ్గరికి వచ్చి జరిగినదంతా చెప్తుంది.

తల్లి మేక ఒక కత్తి, సూది, దారం తీసుకుని తోడేలు దగ్గరకు వెళ్తుంది. తోడేలు పొట్ట కోసి అది మింగిన పిల్లలను బయటికి తీస్తుంది. తర్వాత దాని పొట్టను కుట్టేస్తుంది. అప్పుడు పిల్లలు "తోడేలు చచ్చిపోయిందోచ్!" అంటూ గెంతులేస్తాయి. ఇక తన పిల్లలను తీసుకుని ఇంటికి వెళ్తుంది తల్లి మేక. అది తెచ్చిన ఆహారాన్ని పిల్లలకు పెడుతుంది. పిల్లలు ఎంచక్కా తినేసి వాళ్లమ్మ చెప్పే కథలు వింటూ పడుకుంటాయి.